

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 144 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 14 జనవరి 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




పాఠకులకు
ప్రకటనకర్తలకు
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా
నేడు కార్యాలయానికి సెలవు
కావున రేపు (బుధవారం)
సంచిక వెలువడదు
పునర్దర్శనం గురువారం

## కొచ్చిన్ తరహాలో మామునూరు

# ఎయిర్ పోర్టు!

- ఈ ఏడాది నుంచే రాకపోకలు!
- వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్‌పై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు
- ఈ ఏడాదిలోనే దేశీయ విమానాలు నడిచేలా నిర్మాణం
- డిసెంబరులోగా పూర్తి చేసి దేశీయ విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కసరత్తు



హైదరాబాద్

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్‌లో తొలి దశను డిసెంబరులోగా పూర్తి చేసి దేశీయ విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. నిత్యం ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులపై ఆరా తీస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లో జరిగిన విమానాశ్రయ భూ సేకరణ, ఇతర ప్రణాళికలపై వరంగల్ జిల్లా కలెక్టరు సత్య శారదతో పాటు ఇతర అధికారులకు ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. కేరళ రాష్ట్రంలోని ప్రఖ్యాత కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధ్యయనం చేసి అక్కడి వసతులను - మిగతా3లో



### గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో

## 60 శాతం మంది పాకిస్తానీయులే

- ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది
- హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుంది
- పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారు
- ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారు



రైతులకు గుడ్ న్యూస్..

## వచ్చే నెల ఖాతాల్లోకి రూ.10 వేలు

- ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా
- పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుంది
- బడ్జెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.



## ప్రారంభమైన మహా కుంభమేళా

- త్రివేణి సంగమం వద్ద తొలి రోజు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు
- ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం
- కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది
- అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా.

# పాలేరుకు గోదావరి జలాలు వస్తాయి

- ఛీ ఛీ అనిపించుకోను
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడాది పూర్తియింది
- ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నాం



ఖమ్మం

గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టనెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు. ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజక వర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్య మని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. - మిగతా3లో






# క్రౌడ్ ఫండింగ్‌తో అతిషీ క్యాంపెయిన్

**న్యూఢిల్లీ :** పోలింగ్ గడువు సమీపిస్తుండడంతో దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ప్రధాన పోటీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ మధ్యే ఉంది. కాంగ్రెస్ కూడా ఒంటరిగా బరిలోకి దిగడంతో త్రిముఖ పోటీ తలెత్తడం ఖాయం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరుగుతాయని తెలిసిందే. అదే నెల 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ నెల 10న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఆ రోజు నుంచి నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఈ నెల 17 చివరి తేదీ.ఈ పరిస్థితుల మధ్య ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ఆమె కొత్త కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరించాలని ఆమె నిర్ణయించింది. ఆమె ఈ ఉదయం తన నియోజకవర్గంలో క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషికి క్రౌడ్ ఫండింగ్ కింద కేవలం 4 గంటల్లోనే 11 లక్షల రూపాయలకు పైగా విరాళాలు అందాయి. 190 మంది అతిషికి రూ.11 లక్షల 2 వేల 606 విరాళంగా ఇచ్చారు. అతిషి ఉదయం 10 గంటలకు క్రౌడ్ ఫండింగ్ కోసం విజ్ఞప్తి చేశారు. కల్కాజీ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అతిషి రూ.40 లక్షల క్రౌడ్ ఫండింగ్ కోసం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు డబ్బు అవసరమని అతిషి చెప్పింది. ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు రూ.40 లక్షలు కావాలి. నా క్రౌడ్ ఫండింగ్ ప్రచారానికి మద్దతు ఇవ్వండి. మేము పారిశ్రామికవేత్తల నుండి విరాళాలు తీసుకోబోమని అతిషి చెప్పారు. మేము ప్రజల నుండి వచ్చే విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. అతిషి జీబిష్త్రతిబష్త్రతి.జీజీఎజీజీటఎతిజూజీతీబిం.నీతీణ అనే లింక్‌ను విడుదల చేస్తూ.. ఒక నాయకుడు ప్రజా విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తే, ఏర్పడిన ప్రభుత్వం అతని కోసం పనిచేస్తుందని, అతను పారిశ్రామికవేత్తల నుండి డబ్బు తీసుకొని పోటీ చేస్తే, అది అతనికి పని చేస్తుందని అన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పడినప్పటి నుండి ఢిల్లీలోని సామాన్య ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇవ్వడానికి, ఎన్నికల్లో పోటీ చేయడానికి విరాళాలు ఇచ్చారని అతిషి విలేకరుల సమావేశంలో అన్నారు. 2013లో కూడా ప్రజలు ఎన్నికల్లో చిన్న చిన్న విరాళాలు ఇచ్చారు. 2013లో తను మొదటి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఇంటింటికి వెళ్ళానన్నారు. ప్రజలు అప్పుడు 10 రూపాయలు, 50 రూపాయలు, 100 రూపాయల ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నిజాయితీగల రాజకీయాలు పెద్ద వ్యాపారవేత్తల నుండి విరాళాలు తీసుకోకపోవడం వల్లే సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. వ్యాపారవేత్తల నుండి డబ్బు తీసుకున్న పార్టీలు, ఆ తర్వాత వారి ప్రభుత్వాలు వ్యాపారవేత్తల కోసం పనిచేస్తాయన్నారు. బిజెపి జాబితాకు సంబంధించి రెండు విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అతిషి అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి బిజెపికి అభ్యర్థి లేరు. లేకపోతే ఎందుకు అంత సమయం తీసుకుంటుంది. బిజెపి సీనియర్ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా లేరని వినిపిస్తోందన్నారు.




# ప్రారంభమైన మహా కుంభమేళా

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. తొలి రోజు ఉదయం గంగా యమునా సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం. కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.అయితే మహా కుంభమేళాకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ.5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ.10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ.4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు.కాగా 2019లో జరిగిన అర్థ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ.2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు

**45 రోజుల వేడుక..**

**రూ. 2,00,000 లక్షల కోట్ల బిజినెస్..**

ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈరోజు (జనవరి 13) నుంచి మహా కుంభమేళా 2025 ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంగమ పవిత్ర జలాల్లో స్నానం చేసేందుకు కోట్లాది మంది భక్తులు ప్రయాగ్ రాజ్ చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా గంగా, యమున, సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం ఆచరించి, పూజలు చేస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో కుంభమేళాలో పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు.



**నాలుగు ప్రధాన**

కుంభమేళా భారతదేశంలోని నాలుగు ప్రధాన పవిత్ర స్థలాలలో జరుగుతుంది. హరిద్వార్ (ఉత్తరాఖండ్), ఉజ్జయిని (మధ్యప్రదేశ్), నాసిక్ (మహారాష్ట్ర), ప్రయాగ్‌రాజ్ (ఉత్తర్ ప్రదేశ్). ఈ సంవత్సరం ప్రధాన అమృత స్నానాలు జనవరి 14 (మకర సంక్రాంతి), జనవరి 29 (మౌని అమావాస్య), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహాశివరాత్రి) తేదీలలో ఉంటాయి.

**రూ. 2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా**

దీంతో ఈ సంవత్సరం మహా కుంభమేళాకు 40 కోట్లకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా. ఇది అమెరికా, రష్యా మొత్తం జనాభా కంటే ఎక్కువ కావడం విశేషం. ఈ మహా కుంభమేళా నిర్వహణ కోసం ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 7,000 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించింది. ఫిబ్రవరి 26 వరకు కొనసాగే ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు కూడా శుభప్రదం అవుతుంది. ఈ మహా కుంభమేళా కారణంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఖజానాకు భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం మహా కుంభమేళా 2025 ద్వారా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

**పెరగనున్న యూపీ జీడీపీ**

ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు సగటున రూ. 5,000 ఖర్చు చేస్తే, ఈ కార్యక్రమం నుంచి వచ్చే మొత్తం ఆదాయం రూ.2 లక్షల కోట్లు అవుతుందని అంచనా. కొన్ని అంచనాల ప్రకారం భక్తుల తలసరి వ్యయం రూ. 10,000 వరకు చేరవచ్చని చెబుతున్నారు. అయితే అయితే మొత్తం ఆర్థిక ప్రభావం రూ. 4 లక్షల కోట్లకు చేరుకుంటుందని చెబుతున్నారు. దీంతో యూపీ జీడీపీ 1 శాతానికి పైగా పెరుగుతుందని అంచనా. అయితే 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అర్థ కుంభమేళా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.1.2 లక్షల కోట్లు వచ్చిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇటీవల అన్నారు. ఈసారి మహా కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. దీంతో ఈసారి మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

**వివిధ వ్యాపారాల నుంచి ఎంత ఆదాయం**

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (%జూ×%) ప్రకారం మహా కుంభమేళా నుంచి వివిధ పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయని భావిస్తున్నారు. ప్యాకేజ్డ్ ఫుడ్స్, వాటర్, బిస్కెట్లు, జ్యూస్‌లు, ఇతర ఆహార పదార్థాల వ్యాపారం దాదాపు రూ.20,000 కోట్ల టర్నోవర్‌ను సృష్టిస్తుందని అంచనా. దీంతోపాటు ప్రసాదం, మతపరమైన దుస్తులు, నూనె, దీపాలు, గంగా జలం, విగ్రహాలు, ధూపం కర్రలు, మతపరమైన పుస్తకాలు వంటి ఇతర ఉత్పత్తుల ద్వారా రూ. 20,000 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

**ట్రావెల్ ప్యాకేజీలు..**

ఇది కాకుండా స్థానిక, అంతర్రాష్ట్ర సేవలు, సరుకు రవాణా, టాక్సీ సేవలను కలిగి ఉన్న రవాణా, లాజిస్టిక్స్ రంగం రూ. 10,000 కోట్లు రానుంది. టూర్ గైడ్‌లు, ట్రావెల్ ప్యాకేజీల వంటి పర్యాటక సేవల నుంచి కూడా రూ.10,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించే ఛాన్సుంది. తాత్కాలిక వైద్య శిబిరాలు, ఆయుర్వేద ఉత్పత్తులు, మందుల ద్వారా రూ.3,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తాయని అంచనా వేశారు. వినోదం, ప్రకటనలు, ప్రచార కార్యకలాపాల ద్వారా మరో రూ. 10,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తాయని అంచనా.

# బ్రాహ్మణ జంట నలుగురు పిల్లలను కంటే.. మధ్యప్రదేశ్ బోర్డు వినూత్న ఆఫర్..!

యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్ ఇచ్చింది. బ్రాహ్మణ యువ జంటలు నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతిగా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన పరుశురామ్ కళ్యాణ్ బోర్డు అధ్యక్షుడు పండిట్ విష్ణు రజోరియా ఈ ప్రకటన చేశారు. రాష్ట్ర క్యాబినెట్ హెూదాలో ఉన్న ఆయన ఇలాంటి ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన బ్రాహ్మణ కమ్యూనిటీకి సంబంధించిన కార్యక్రమంలో రజోరియా మాట్లాడుతూ.. దేశంలో నాస్తికుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని అన్నారు. మనం కుటుంబాలపై దృష్టి సారించకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. 'నాకు యువత మీద చాలా ఆశలు ఉన్నాయి. వయసుపైడిన వారిపై పెద్దగా ఆశలు పెట్టుకోలేం. జాగ్రత్తగా వినండి. భవిష్యత్ తరాన్ని రక్షించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. యువత జీవితంలో సెటిలై ఒక సంతానంతో సరిపెట్టుకుంటున్నారు. ఇది పెద్ద సమస్య అయిపోయింది. ప్రతి జంట నలుగురు పిల్లలను కనాలని నేను మిమ్ములను కోరుతున్నా' అని రజోరియా సూచించారు. నలుగురు పిల్లలను కంటే ఆ బ్రాహ్మణ జంటకు పరుశురామ్ కళ్యాణ్ బోర్డు రూ.లక్ష బహుమతి ఇస్తుందని రజోరియా చెప్పారు. బోర్డు అధ్యక్షుడిగా తాను ఉన్నా లేకున్నా ఈ నగదు పురస్కారం ఇవ్వబడుతుందని అన్నారు. యువత చాలా మంది పిల్లల చదువుల ఖర్చు భారీగా ఉంటుందని చెబుతున్నారని, ఏదోలా పిల్లలను చదించుకోవాలని, ఖర్చు భయంతో పిల్లలను కనడం ఆపవద్దని సూచించారు. అలా చేస్తే దేశం పూర్తిగా నాస్తికుల చేతుల్లోకి వెళ్లిపోతుందని చెప్పారు. అనంతరం రజోరియా ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడుతూ.. ఈ ప్రకటన పూర్తిగా తన వ్యక్తిగతమని, ఈ ప్రకటనతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బ్రాహ్మణ కులానికి సంబంధించిన కార్యక్రమంలో తాను ఈ ప్రకటన చేశానని చెప్పారు. పిల్లలను చదివించడం, ఉన్నత స్థానాలకు చేర్చడం బ్రాహ్మణ సమాజానికి పెద్ద కష్టమేమీ కాదని అన్నారు.



## యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్

**నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతి**

**భోపాల్ :** యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్ ఇచ్చింది. బ్రాహ్మణ యువ జంటలు నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతిగా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన పరుశురామ్ కళ్యాణ్ బోర్డు అధ్యక్షుడు పండిట్ విష్ణు రజోరియా ఈ ప్రకటన చేశారు. రాష్ట్ర క్యాబినెట్ హోదాలో ఉన్న ఆయన ఇలాంటి ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన బ్రాహ్మణ కమ్యూనిటీకి సంబంధించిన కార్యక్రమంలో రజోరియా మాట్లాడుతూ.. దేశంలో నాస్తికుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని అన్నారు. మనం కుటుంబాలపై దృష్టి సారించకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. 'నాకు యువత మీద చాలా ఆశలు ఉన్నాయి. వయసుపైడిన వారిపై పెద్దగా ఆశలు పెట్టుకోలేం. జాగ్రత్తగా వినండి. భవిష్యత్ తరాన్ని రక్షించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. యువత జీవితంలో సెటిలై ఒక సంతానంతో సరిపెట్టుకుంటున్నారు. ఇది పెద్ద సమస్య అయిపోయింది. ప్రతి జంట నలుగురు పిల్లలను కనాలని నేను మిమ్ములను కోరుతున్నా' అని రజోరియా సూచించారు.నలుగురు పిల్లలను కంటే ఆ బ్రాహ్మణ జంటకు పరుశురామ్ కళ్యాణ్ బోర్డు రూ.లక్ష బహుమతి ఇస్తుందని రజోరియా చెప్పారు. బోర్డు అధ్యక్షుడిగా తాను ఉన్నా లేకున్నా ఈ నగదు పురస్కారం ఇవ్వబడుతుందని అన్నారు. యువత చాలా మంది పిల్లల చదువుల ఖర్చు భారీగా ఉంటుందని చెబుతున్నారని, ఏదోలా పిల్లలను చదించుకోవాలని, ఖర్చు భయంతో పిల్లలను కనడం ఆపవద్దని సూచించారు. అలా చేస్తే దేశం పూర్తిగా నాస్తికుల చేతుల్లోకి వెళ్లిపోతుందని చెప్పారు.అనంతరం రజోరియా ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడుతూ.. ఈ ప్రకటన పూర్తిగా తన వ్యక్తిగతమని, ఈ ప్రకటనతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బ్రాహ్మణ కులానికి సంబంధించిన కార్యక్రమంలో తాను ఈ ప్రకటన చేశానని చెప్పారు. పిల్లలను చదివించడం, ఉన్నత స్థానాలకు చేర్చడం బ్రాహ్మణ సమాజానికి పెద్ద కష్టమేమీ కాదని అన్నారు.

## రైతులకు గుడ్ న్యూస్..

## వచ్చే నెల ఖాతాల్లోకి రూ.10 వేలు



వచ్చే ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బడ్జెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

**ఫిబ్రవరి మొదటి వారంలో..**

అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుంది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుందా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

**వీరికి ఎంతో ఉపయోగం..**

తాజా సమాచారం ప్రకారం రైతుల %వ-ఖ్జ% (ఎలక్ట్రానిక్ కేవైసి) పూర్తి చేసుకున్న వారికే పథకంలో ప్రయోజనం లభిస్తుంది. %వ-ఖ్జ% పూర్తి చేయని రైతులు ఈ పథకం ప్రయోజనాలు పొందలేరు. అయితే గతంలో రైతులు ఏడాదికి రూ. 6 వేలను మూడు వాయిదాలను పొందుతారు. ఇప్పుడు పెంచనున్న రూ.10 వేల మొత్తాన్ని మూడు వాయిదాలలో ఎలా చెల్లిస్తారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం కింద అందించే మొత్తం రూ.10,000 అందిస్తే రైతులకు వ్యవసాయ పనులు, కూలీలకు, కరెంట్ సహా ఇతర ఖర్చులకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా చిన్న రైతులకు ఈ మొత్తం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నిధులు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.

**పీఎం కిసాన్ నిధి పథకం**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2018 డిసెంబర్ 1న ప్రారంభించింది. ఈ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా రైతులకు సహాయం అందించడమే ఈ పథకపు ప్రధాన ఉద్దేశం. 18వ విడత విడుదలతో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతులు %ూవీ-ఖ×ూాచీ% పథకం కింద రూ. 3.45 లక్షల కోట్లు అందుకున్నారు. ఈ ఏడాది 19వ విడత నిధులు విడుదల చేయనున్నారు.

## గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో

## 60 శాతం మంది పాకిస్తానీయులే



**న్యూఢిల్లీ :** గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తాన్ సంతతికి చెందిన వారేనని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుందన్నారు. జనవరి 15వ తేదీన ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాద చర్యలను నిరోధించేందుకు గతేడాది 15 వేల మంది సైనికులను చేర్చుకుకోవడంతో ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ఉగ్రవాదులు తమ చర్యలను వేగం చేశారు. ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారని, గతేడాది 60 శాతం మందిని అంతమొందించామని తెలిపారు. ఇక భారత్, చైనా సైన్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు అవసరమని పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, కెపబిలిటీ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని తెలిపారు. చొరబాటు ప్రయత్నాలను అడ్డుకుంటున్నామని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.

# పాలేరుకు గోదావరి జలాలు వస్తాయి

-మొదటిపేజీ తరువాయి

మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ ఛీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు.

సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి తుమ్మలతోపాటు ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం వరుసగా మంత్రులు మాట్లాడారు. ఆ క్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి గోదావరి జలాలను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. పామాయిల్ సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. 46 మండలాలకు సాగు నీరు అందించే భాగ్యం తనకు దక్కిందంటూ మంత్రి తుమ్మల ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

ఒక్క రఘునాథ పాలెం మండలానికి సాగు నీరు ఇవ్వ లేక పోయానన్న బాధ గతంలో ఉండేదని.. ఇప్పుడా ఆ బాధ సైతం తనకు లేదన్నారు. మీరు పామాయిల్ సాగు చేయండి.. ఉగాది నాటికి సాగు నీరు తీసుకు వచ్చి మీ మొక్కలు బతికిస్తాంటూ రైతులకు మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ



రాజ్యం వచ్చి ఏడాది పూర్తియిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ప్రతిపక్షం అవాక్కులు చవాక్కులు పేలినా.. వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడికి అభివృద్ధి సంక్షేమం అందజేస్తామన్నారు.

అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2500 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అపర భగీరథుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. మంత్రులమంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను తక్కువ ఖర్చు రూ. 54 కోట్లతో 2,500 ఎకరాలకు సాగునీరు అందించనుండడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాకు వ్యవసాయంతో పాటు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను మంత్రి తుమ్మల పట్టబట్టి మరి సాధించారన్నారు. సంక్రాంతి కానుకగా రఘునాథపాలెం ప్రజలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఇవ్వాలని తుమ్మల పట్టుబట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మంత్రులమందరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రంగా ఆయకట్టు నిర్మించినా.. సాగులోకి మాత్రం తీసుకు రాలేదన్నారు. రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మించి.. ఒక్క ఎకరాకు సైతం సాగు నీరు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా రైతులు పంట పండించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని ఆయన పేర్కొన్నారు.

# పల్లె పోరుకు అంతా రెడీ

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధం గా ఉండేలా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఒకపక్క అధికార యంత్రాంగం స్థానిక సమరానికి సన్నద్ధమవుతుండగా, మరోవైపు పార్టీలు సైతం వ్యూహాలను పదునుపెడుతున్నాయి.

రాబోయే పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఆయా రాజకీయ పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలవారీగా పార్టీ పరిస్థితులను సమీక్షించి అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి పట్టు సాధించేందుకు వ్యూహాలను సిద్దం చేసుకున్నాయి. పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు జిల్లాలవారీగా ఆయా పార్టీల అగ్రనేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా ఆయా పార్టీల నేతలు ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నారు. వీటితోపాటు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్ వంటి సోషల్ మీడియా ద్వారా పార్టీకి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా పార్టీల వ్యవహారాలలో ఇప్పటివరకు కొనసాగుతున్న విధానాలను సమీక్షించుకుని అవసరమైన అంశాలలో కొన్ని మార్పులు చేయనున్నట్లు తెలిసింది. ప్రధానంగా మూసపద్ధతికి స్వస్తి పలికి ఆధునిక విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చే విషయంపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.ఆశావహులు స్థానికంగా అందుబాటులో ఉన్న కళాకారులు, పాటల రచయితలతో తమ పేర్లపై పాటలు రాయించుకుంటున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రచార వ్యూహాలపై ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. మంత్రులు జిల్లాల వారీగా బాధ్యత తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని చెప్పారు. అలాగే సిట్టింగ్ ఎంఎల్‌ఎలు ఉన్నచోట ఒక విధంగా, ప్రతిపక్ష ఎంఎల్‌ఎలు ఉన్నచోట మరో విధమైన వ్యూహాలు అనుసరించి సాధ్యమైనంత ఎక్కువ స్థానాలు గెలవాలని తెలిపారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే బిఆర్ఎస్ తమ పార్టీ శ్రేణులను స్థానిక సమరానికి సిద్ధం చేస్తున్నది. ఏడాది కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎక్కువ స్థానాలు గెలిచేందుకు బిఆర్ఎస్ అధిష్టానం వ్యూహాలు సిద్ధం చేసుకుంటుంది.

రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి.. ఎన్నికల రంగంలోకి దూకేందుకు స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారు. సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఔత్సాహికులు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామాల్లో మళ్లీ రాజకీయం ఊపందుకోనుంది. ఒకవైపు ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నాయకులు, యువకులు చొరవ చూపుతున్నారు. గ్రామాలలో మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలతో నిత్యం సమావేశమవుతున్నారు. గ్రామంలో ముఖ్య నాయకులు, పెద్దలను కలుస్తూ వారి ఆశీస్సులు పొందే ప్రయత్నం చేస్తున్నారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీకి యువత ఉత్సహం చూపుతోంది. ముఖ్యంగా మొదట జరిగే సర్పంచ్ ఎన్నికలపై ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఆయా పార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు, ఏ పార్టీలో సభ్యత్వం లేని వారు కూడా ఆయా పార్టీల మద్దతు కూడగట్టి పోటీచేయాలనే ఆసక్తితో ఉన్నారు.

# కొచ్చిన్ తరహాలో మామునూరు ఎయిర్ పోర్టు!

-మొదటిపేజీ తరువాయి

ఇక్కడా అమలయ్యేలా చూడాలని చెప్పారు. దీంతో ఈ నెలాఖరులో భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి కొచ్చి విమానాశ్రయంలోని వసతులు, సౌకర్యాలపై అధ్యయనానికి వెళ్తామని సంబంధిత వర్గాలు తెలిపాయి.

**కొచ్చిన్ విమానాశ్రయం వలే మామునూరు ఉండాలని సీఎం రేవంత్ అభిలాష.**

విమానాశ్రయం ప్రత్యేకతల ఎంటో తెలుసుకుందాం : -

కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్? (సీఐఏఎల్) పట్టణానికి 28 కి.మీ.ల దూరంలో నెడుంబస్సెరీ ప్రాంతంలో 1213 ఎకరాల్లో కట్టారు.

1999 మే 25న అప్పటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ ప్రారంభించారు.

ఏ ప్రాంతంలో నుంచైనా చేరుకునేలా 56 రేడియల్ రోడ్లను నిర్మించారు.

సమీప పర్యాటక ప్రాంతాలైన పథనంతిట్ట, ఎర్నాకులం, కొట్టాయం, అలిప్పి నుంచి నేరుగా చేరుకులా ఎక్స్‌ప్రెస్ జాతీయ రహదారులను నిర్మించారు.

ప్రభుత్వ -ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)లో నిర్మించిన తొలి ఎయిర్ పోర్ట్ ఇది.

32 దేశాలకు చెందిన 10 వేల మంది ఎన్ఆర్ఐలు ఈ విమానాశ్రయ నిర్మాణానికి నిధులు ఇచ్చారు.

కేరళలోని ఎర్నాకులం జిల్లా కేంద్రం కొచ్చిన్. ఇది సముద్ర తీర పట్టణం. కొచ్చి మహానగర జనాభా 31 లక్షలు. అక్షరాస్యత 98%.

కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ నుంచి ప్రస్తుతం 31 అంతర్జాతీయ, 22 దేశీయ గమ్యస్థానాలకు విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి.

పూర్తిగా సోలార్ విద్యుత్తుతో నడిచే విమానాశ్రయాల్లో అంతర్జాతీయంగా మొదటి స్థానంలో ఉంది.

తొలుత దేశీయ విమానాల రాకకు టెర్మినల్‌లను నిర్మించారు. అనంతరం దశల వారీగా విస్తరణ చేశారు. ప్రస్తుతం మూడు టెర్మినళ్లు ఉన్నాయి. ఒకటి దేశీయ, రెండోది అంతర్జాతీయ



విమానాల రాకపోకలకు సేవలు అందిస్తోంది. మరో దానిలో కార్గొ సేవలను నిర్వహిస్తున్నారు.

2023 - 2024లో 1.08 కోట్ల ప్రయాణికులు రాకపోకలు సాగించారు. ప్రయాణికుల రాకపోకల పరంగా దేశంలోనే 8వ స్థానంలో ఉంది.

**అభివృద్ధికి ఆస్కారం : -**

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ ప్రారంభమైతే కొచ్చిన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ మాదిరిగానే ఇక్కడా సమీప పర్యాటక ప్రాంతాలైన భద్రాచలం, రామప్ప, లక్నవరం, మేడారానికి మరింతగా సందర్శకులు పెరుగుతారని రాష్ట్ర ప్రభుత్వం అనుకుంటోంది. టైర్ 2 పట్టణాల్లోనూ ఐటీ విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఎయిర్ పోర్ట్ కీలకంగా మారనుంది. దేశీయ విమానాల రాకపోకలు ప్రారంభమైతే దశల వారీగా అంతర్జాతీయ సర్వీసులను ఇక్కడి నుంచి ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మరో 253 ఎకరాల భూ సేకరణ : దాదాపు 1000 ఎకరాల్లో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 700 ఎకరాలుండగా మరో 253 ఎకరాల భూ సేకరణకు ప్రభుత్వం రూ.205 కోట్లు మంజూరు చేసింది. ప్రత్యేక కమిటీ ద్వారా రైతులను ఒప్పించి వారికి త్వరితగతిన పరిహారం అందించి ఈ నెలాఖరులోగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. మొదటి దశ విమానాల రాకపోకలకు వీలుగా మార్చిలో టెర్మినల్‌లను నిర్మించేందుకు ఆకృతులను తయారు చేసి, అనంతరం వాటికి టెండర్లు పిలవాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.

రహదారుల విస్తరణ : ఉత్తర తెలంగాణలో మరో ముఖ్య పట్టణమైన కరీంనగర్‌తో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రజలు వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచే రాకపోకలు సాగించేలా రహదారులను మెరుగుపరుస్తారు. ప్రస్తుతం వరంగల్ - కరీంనగర్ మధ్య 80 కి.మీ. మేర నేషనల్ హైవే విస్తరణ పనులు జరుగుతున్నాయి. వరంగల్ - ఖమ్మం నేషనల్ హైవే ప్రస్తుత రద్దీకి అనుగుణంగా లేదు. నల్గొండ జిల్లా ప్రజలను ఓరుగల్లుతో అనుసంధానించేందుకు వరంగల్ - దంతాలపల్లి -సూర్యాపేట వరకు 2 వరుసల నేషనల్ హైవే ఉంది. దీన్ని నాలుగు వరుసలుగా విస్తరణ చేయాల్సి ఉంది. ఓరుగల్లు నుంచి 15 కి.మీ. దూరంలో ఉన్న మామునూరుకు వరంగల్, హనుమకొండ, కాజీపేట 3 నగరాల నుంచి రేడియల్ రహదారులు నిర్మించాలి. నగర ఇన్నర్, అవుటర్ రింగురోడ్లను ఎయిర్ పోర్టుతో అనుసంధానిస్తారు.

## ఆ పథకం అమలు చేయకపోతే కూలీలు తిరగబడుతారు..

**సంగారెడ్డి :** ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వ్యవసాయ కూలీలందరికి వర్తింపజేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. లేదంటే గ్రామాల్లో కూలీలు తిరగబడుతారు.. తస్మాత్ జాగ్రత్త అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అనే పథకం కింద వ్యవసాయ కూలీలకు నెలకు వెయ్యి చొప్పున 12 వేలు ఇస్తామన్నారు. ఉపాధి హామీ పనిలో మట్టి పనులకు పోయే వారిని వ్యవసాయ కూలీలుగా గుర్తిస్తామన్నారు. మన రాష్ట్రంలో 50 లక్షల ఉపాధి హామీ కార్డుల కింద.. కోటి 2 లక్షల మంది మట్టి పనికి వెళ్తున్నారు. ఒక్క సెంట్ భూమి ఉన్నా.. వారు కూలీ కాదు అని నిబంధన పెట్టారు. ఉపాధి హామీ కింద ఈ ఏడాది 20 రోజులు పని చేసి ఉంటేనే కూలీ అని గుర్తిస్తామన్నారు. సెంటు భూమిలో ఏమైనా పండుతదా..? ఆ సెంటు భూమిలో వ్యవసాయం చేసుకుని దళితుడు, గిరిజనుడు బతుకుతాడా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎకరం కంటే తక్కువ భూమి ఉన్న రైతులు 24 లక్షల 57 వేల మంది రైతులు ఉన్నారు. ఇందులో దళితులు, గిరిజనులు, బీసీలు ఉన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటే దళిత గిరిజన రైతులకు శఠగోపం పెట్టడమేనా..? వాళ్ల నోరు నొక్కడమేనా..? ఈ పథకాన్ని వారికి వర్తింపజేయొద్దని, వారి నోర్లు నొక్కాలని మీకు చేతులు ఎలా వచ్చాయి..? కోటి మంది కూలీలు ఉంటే 10 లక్షల మందికే ఇస్తామంటున్నారు. ప్రభుత్వం నిజాయితీగా ఆలోచించి.. ఎకరం లోపు ఉన్న రైతులకు మేలు చేయాలి. నీకు ఇష్టం లేకపోతే పథకం బంద్ చేయ్.. తప్పయిందని క్షమాపణ చెప్పు. వ్యవసాయ కూలీలను మోసం చేయొద్దు. రెక్కాడితే కానీ డొక్కాడని కూలీలకు కోత పెట్టడం అవసరమా..? వ్యవసాయ కూలీల పక్షాన కోరుతున్నాను.. ఉపాధి హామీలో మట్టి పనికి వెళ్లే కూలీకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయండి. గ్రామ సభలు పెడితే తిరగబడుతారని హెచ్చరిస్తున్నా.. కూలీలు తిరగబడుతారని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నా.. ఆకలి ఉంది కాబట్టి కడుపు నింపుకోవడానికి కూలీకి పోతున్నారు.. ఎకరం లోపు భూములు ఉన్నవారందరిని వ్యవసాయ కూలీలుగా గుర్తించి ఈ పథకం కింద లబ్ది చేకూర్చాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రైతు భరోసా గైడ్ లైన్స్ విడుదల సాగు భూములకే భరోసా..



**హైదరాబాద్:** తెలంగాణ రైతులు ఏడాదిగా ఎదురు చూస్తున్న రైతు భరోసా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పరిమితితో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇస్తామని ప్రకటించింది. పంట వేసినా, వేయకపోయినా సాగుభూమి అయితే చాలని స్పష్టం చేసింది. సాగుభూములు కానివాటిని జాబితా తయారు చేయాలని కలెక్టర్లను ఆదేవించింది. మరోవైపు సాగుభూములకు జనవరి 26 నుంచి రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఎవరెవరు అర్హులు అనే విషయంలో రైతులకు అవగాహన ఉండాలని ఉత్తర్వులు జారీ చేసింది. రైతులకు పెట్టుబడిసాయం అందించడం ద్వారా ఉత్పాదకత పెంచడం, ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడంతోపాటు ఆధునిక పద్ధతులు ఆచరించేందుకు అవసరమైన వనరులు సేకరించడానికి వీలు కలుగుతుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.ఇక తాజాగా ఉత్తర్వల ప్రకారం.. గ్రామీణాభివృద్ధి, ఆహార భద్రతకు తోడ్పడడంతోపాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని పేర్కొంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పథకం అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. భూభారతి ఇప్పటి వరకు ధరణి పోర్టల్‌లో నమోదు అయిన వ్యవసాయ యోగ్యమైన భూ విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతుభరోసా సాయం అందించాలని ఉత్తర్వుల్లు పేర్కొంది. వ్యవసాయ యోగ్యం కాని భూములకు భూములకు ఎలాంటి సాయం ఇవ్వమని స్పష్టం చేసింది.ఇక తాజా ఉత్తర్వుల ప్రకారం సాగు యోగ్యమైన భూములకు, అటవీ హక్కుల చట్టం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులకు కూడా రైతు భరోసా అందిస్తుంది. రిజర్వు బ్యాంకు నిర్వహించే డీబీటీ పద్ధతిలో రైతుభరోసా సాయం రైతుల ఖతాల్లో జమ చేయాలని ఆదేశించింది. ఎకరాకు(రెండు పంటలకు కలిపి) రూ.12 చొప్పున సాయం అందిస్తామని పేర్కొంది. వ్యవసాయ శాఖ సంచాలకులు రైతుభరోసా పథకం అమలు చేస్తారని ఐటీ భాగస్వామిగా నేషనల్ ఇన్‌ఫర్మేటిక్స్ సెంటర్ వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని తెలిపింది. జిల్లాల్లో రైతు భరోసా పథకం అమలు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు బాధ్యులుగా ఉంట్టారని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## ట్రేడ్ లైసెన్సల మాఫియా

**హైదరాబాద్ :** కంచే చేను మేసిన చందంగా సర్కిళ్లలో అధికారులు ట్రేడ్ లైసెన్స్‌ల వెరిఫికేషన్‌లో పలు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జీహెచ్ఎంసీ ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన ట్రేడ్ లైసెన్సులను వెరిఫికేషన్ చేస్తే కొంత మేరకు ఆదాయం సమకూరుతుందని భావించి కమిషనర్ వెరిఫికేషన్ ఆదేశాలు జారీ చేశారు. అయితే కొందరు అవినీతి అధికారులకు వరంగా మారినట్లు కూడా విమర్శలున్నాయి.జీహెచ్ఎంసీ పరిధిలోని 30 సర్కిల్స్‌లో ఉన్న సుమారు రెండు లక్షల 49 వేల 522 ట్రేడ్ లైసెన్సులను మరోసారి సర్కిళ్ల వారీగా వెరిఫికేషన్ చేయాలని కమిషనర్ జారీ చేసిన ఆదేశాల మేరకు దాదాపు అన్ని సర్కిళ్లలో గడిచిన పదిహేను రోజులుగా వెరిఫికేషన్ కొనసాగుతుంది. అన్ని సర్కిళ్లలోనున్న ట్రేడ్ లైసెన్స్‌లలో అత్యధికంగా 34 వేల 137 ట్రేడ్ లైసెన్స్‌లు గోషామహల్ సర్కిల్‌లో ఉండగా, అత్యల్పంగా చాంద్రాయణగుట్టలో 2451 ఉన్నట్లు సమాచారం. ఈ ట్రేడ్ లైసెన్స్‌లకు సంబంధించి కొనసాగుతున్న వ్యాపారాలు తీసుకున్న లైసెన్స్ ప్రకారమే కొనసాగుతున్నాయా? అదనంగా వ్యాపార లావాదేవీలు ఏమైనా జరుగుతున్నాయా? అన్న కోణాల్లో ఈ వెరిఫికేషన్ కొనసాగుతున్నట్లు సమాచారం. ఏండ్ల కింద తీసుకున్న ట్రేడ్ లైసెన్సులకు సంబంధించి కొనసాగుతున్న వ్యాపారాలు నేడు ఒకటి నుంచి రెండు, మూడు మలిగీలకు, అంతస్తులకు విస్తరించిన వాటిని తాజాగా అప్ డేట్ చేస్తే కొంత మేరకైనా బల్దియాకు లాభం చేకూరుతుందని అధికారులు భావించగా, స్వామి కార్యం స్వకార్యం అన్న చందంగా కొందరు అధికారులు సర్కిళ్లలో ట్రేడ్ లైసెన్స్‌ల దందాలను కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా వ్యాపారస్తుల నుంచి బేరసారాలు కుదుర్చుకుని పాత లైసెన్సుల ఫీజులనే కొనసాగిస్తూ జీహెచ్ఎంసీ ఖజానాకు రావాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.ఏళ్ల క్రితం జారీ చేసిన ట్రేడ్ లైసెన్స్‌లను ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులకు అనుగుణంగా అప్‌డేట్ చేసేందుకు కొందరు కార్పొరేషన్ ఉద్యోగులు నిజాయితీగా విధులు నిర్వహిస్తుండటంతో.. కొందరు డిప్యూటీ కమిషనర్లు, మెడికల్ ఆఫీసర్లు అడ్డుపడుతున్నట్లు సిబ్బంది బాహాటంగానే చెబుతున్నారు. వ్యాపారస్తుల నుంచి బేరసారాలు కుదుర్చుకుని పాత ట్రేడ్ లైసెన్స్ కొనసాగించేలా డిప్యూటీ కమిషనర్లు, మెడికల్ ఆఫీసర్లు వారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఈ క్రమంలో అధికారుల అవకతవకలను ప్రశ్నిస్తున్న శానిటరీ జవాన్, లైజనింగ్ ఆఫీసర్లకు కారణం లేకుండానే నోటీసులు జారీ చేసి వేధింపులకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఇలాంటి పరిణామాలు ఇటీవలే ఖైరతాబాద్, మెహిదీపట్నం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ సర్కిళ్లలో చోటుచేసుకున్నట్లు వినికిడి. ఈ వ్యవహారంపై నోటీసులు స్వీకరించిన కొందరు ఉద్యోగులతో పాటు మరి కొందరు యూనియన్ నేతలు సంక్రాంతి పండుగ తర్వాత కమిషనర్ వద్ద పంచాయతీ పెట్టేందుకు సిద్దమవుతున్నట్లు తెలిసింది

# తెలుగు సంస్కృతికి ప్రతీక సంక్రాంతి

యుగయుగాలుగా, తరతరాలుగా అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తున్న క్షీర ధార హైందవ సంస్కృతి. ఆ పాల వెల్లువలో పెల్లుబికిన మీగడ తరగలే మన సాంప్రదాయాలు. హైందవ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆచారాలకు "పండగ కేంద్ర బిందువు, పండుగలు శుభ సూచకాలు. ప్రతి కుటుంబంలో కష్ట నష్టాలను మరపించి, నూతనోత్సాహాన్ని కలిగిస్తాయి. పండగలు పురాణేతిహాస, రుతు సంబంధాలు, శీతోష్ణ స్థితుల, సామాజిక జీవన విధానాధారాలుగా ఏర్పడ్డాయి. ప్రతి పండగలో పరమార్థం ఉన్నందునే అవి సాంప్రదాయాలుగా మారాయి. డోలు సన్నాయి వాద్యాలు, వాటి రాగాలకు అనుగుణంగా విన్యాసాలు చేసే అలంకృత గంగిరెద్దులు, హరిలో రంగ హరీ అంటూ, నడినెత్తి నుండి నాసిక దాకా తిరుమణి శ్రీచూర్ణ పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లు ఘల్లుమనగా, బోడి తలపై రాగి అక్షయపాత్ర కదల కుండా, చిందులు తొక్కే హరిదాసులు, అడుగడు గునా ముంగిళ్లలో రంగుల ఆకృతులు, భోగిమం టలు, కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు, బొమ్మల పండుగలతో కలబోసిన గ్రామీణ సుందర మనో హర దృశ్యాలు తెలుగు వారికే ప్రత్యేకమైన సాంప్ర దాయ ప్రతీకలు. చాంద్రమానం" పాటించే తెలుగువారు "సౌరమానం" ప్రకారం జరిపే పండుగ సంక్రాంతి", "తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమ కేశు సంచరత: సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తర: రాశౌ సంక్రమణ ప్రవేశ: సంక్రాంతి". మేషం మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి.సంక్రాంతి అంటే మారడం, చేరడం అని అర్థం. కర్కాటకం నుంచి మకర సంక్రాంతి వరకు సూర్యుడు దక్షిణాభి ముఖంగా సంచరించడం వల్ల ఈ కాలాన్ని 'దక్షిణాయణం' అంటారు. మకర సంక్రాంతి నుంచి కర్కాటక సంక్రాంతి వరకు ఉత్తరాభి ముఖుడై సంచరించడం వల్ల ఈ కాలాన్ని 'ఉత్తరాయణం' అని అంటారు. దేవతలకు ఉత్తరాయణం ఉత్తమ కాలమని, దక్షిణాయణం పితృదేవతలకు ముఖ్య కాలమని భావిస్తారు. ఉత్తరాయణంలో మరణిస్తే మోక్షప్రాప్తి కలుగు తుందంటారు. అందుకే అంపశయ్యపై భీష్మా చార్యుడు ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే వరకు వేచి ఉన్నాడని మహా భారతం చెబుతోంది. మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి సంబరాలలో మొదటిది భోగి పండగ. ఇతర పండుగల వలె తిథి ప్రధానము అయినది కాదు. ఇది ధనుర్మాసానికి, దక్షిణాయనానికి ఆఖరు రోజు. మకర సంక్రమణానికి పూర్వపు రోజు. గోదాదేవి తిరుప్పావై రచన పూర్తి చేసిన ముప్పయవ నాడు రంగ నాథుడు ప్రత్యక్షమై అమెను వివాహమాడతానని, సకల భోగాలు సమకూరుస్తానని చెప్పి, వివాహమాడగా, వివాహ తంతు పూర్తికాగానే ఆమె స్వామి వారిలో ఐక్యం పొందుతుంది. అందుకే "భోగి" అని ఈ పర్వమానికి పేరు. జన సామాన్యానికి భోగ భాగ్యాలు ఇచ్చే రోజని ప్రతీతి. భోగినాడు మేఘాధిపతి యైన ఇంద్రపూజు చేయడం ఆనవాయితీ. బలి చక్రవర్తి అణగిన దినంగా చెపుతారు. భోగి నాడు భోగి పీడ నివారణ, తెల్లవారగనే అభ్యంగన స్నానం చేయడం, విధాయక కృత్యం. చంటిపిల్లలకు తలంటు పోసి, భోగి పళ్ళు పోయడంతో దృష్టి పరిహారం చేస్తారు. కొత్త బట్టలు కట్టి, కుర్చీలో కూర్చుండ చేసి, రేగు పళ్ళు, పైసలు, చెరుకు ముక్కలు, బోడికలు దిగువార బోస్తారు. ధనుర్మాసం నెల రోజులు ఆడపిల్లలు తయారు చేసిన గొబ్బి పిడకలు చేయడం, తెల్లవారగట్లు భోగిమంటలు చేయడం ఆచరిస్తారు. మకర సంక్రాంతి సూర్యుడు ఉత్తర గతుడు కావడం త ఉత్తరాయణ ప్రవేశమవుతుంది. ఉత్తరాయణం దేవతలకు అర్హమైన కాలం, ఈ అయనంలో మృతి చెందిన వారు పుణ్యాత్ములై, సూర్య




సాయుజ్యం పొందగలరని వేద వచనం. సూర్య సంచారమును బట్టి ఏర్పడిన పండుగ. ఆడపిల్లలు తెల్లవారు జామున లేచి పెట్టే గొబ్బిల్లు, ఆర్ష కర్మలలో ప్రాముఖ్యం కలిగిన కళా భిజ్ఞత ఉట్టిపడే ముగ్గులు, పళ్ళ నైవేద్యాలు, బాజా భజంత్రీల వాద్యాలు, ఎక్కడ చూసినా ఈనాడు దర్శనమిస్తాయి. రెండవ నాడు జరిపే మకర సంక్రాంతి అత్యంత పురాతనమైనది. సంక్రాంతి నాడు గంగలో స్నానం చేసి, బ్రాహ్మణునికి పెరుగు దానం చేయాలనే నియమాన్ని పాటించిన యశోదకు కృష్ణుడు జన్మించాడని దుర్వాసముని ద్వారా వివరింపబడి, ఆయన సూచనపై ద్రోణాచార్యుని సతి కృపి, సంక్రాంతి పర్వాన్ని జరిపి, పెరుగు దానం చేయడం ద్వారా అశ్వత్థామకు జన్మనిచ్చినట్లు పురాణ కథనం. ఈ సందర్భంగా నువ్వుల ముద్దలతో నలుగు పెట్టుకుని, తలంటి స్నానాలు చేసిన ముత్తయిదువలు, అలంకృతులై, ఐదు మట్టి ముంతలు పుచ్చుకుని, ఒక్కొక్క ముంతలో బియ్యం, పప్పు దినుసులు, చెరుకు, క్యాబేజీ ముక్కలు, రేగుపళ్ళు, నువ్వులు ఉంచి, మూకుడు మూతతో ఉంచి, ఎరిగిన వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి ఇస్తారు. నువ్వులతో చేసిన భక్ష్యాలతో భోజనం చేస్తారు. చిన్నపిల్లలకు మిఠాయి ఉండలు, రేగు పళ్ళు పంచుతారు.మకర సంక్రాంతినాడు రాముని పూజచేసి ఉపవాసం ఉండాలని చతుర్వర్గ చింతామణిలో ఉంది. ఈనాడు సూర్యుని ఆరాధించి, తిలలు, కూష్మాండాలు, భాండాలు, కంబళి, ధా న్యాలు, లోహాలు, వస్త్రాలు, తైల దీపాలను దానం చేయాలని శాస్త్ర వచనం. భోజనానికి బంధు మిత్రులను ఆహ్వానించడం, నగలతో అలంకరించుకుని నూతన వస్త్ర ధారణ గావించిన ముత్తయిదువలు పంచదారలో నువ్వులు కలిపి చిమ్మిలి చేసి, పంచి పెడతారు.

సంవత్సరం పొడువునా, స్నేహితులై ఉండాలని ఆకాంక్షిస్తూ, శుభ, సుఖ ప్రదం కావాలని దీవనలను పెద్దవారి నుండి పొందడం ఆచారం. ఇక చివరిది కనుము పండుగ. అధర్వణ వేదంలో దీనిని వృషభోత్సవమని పేర్కొన్నారు. ముందు సంక్రమణం పెళ్ళిన మరువాడు పశువులకు చేసే పండగ ఇది. కనుమ నాడు మినుములు తినాలట..కనుమనాడు మినుములు తినాలని, లేకపోతే యముడు ఇనుము కొరికిస్తాడని పెద్దలు అంటారు. కొన్ని ప్రాంతాల్లో కనుమనాడు తమ గ్రామ దేవతలకు నైవేద్యాలను సమర్పించే ఆచారం ఉంది. పురుషులు గ్రామ పొలిమేరల్లో కోడి పందాలు, పొట్టేళ్ల పందేలు జరుపుతారు..కనుమ రోజున ప్రయాణం పెట్టుకో కూడదని అంటారు. వెళ్తే వెంటనే తిరిగి రావడం కుదరదని ప్రతీతి. కనుమ నాడు కాకి కూడా ఎక్కడకీ బయల్దేరదనే సామెత. కనుమునాడు గోపూజ చేయడం కొన్ని చోట్ల కనిపి స్తుంది. ఆవులను, దూడలను, ఎడ్లను, శుభ్రంగా కడిగి, కొమ్ము లకు ముఖానికి పసుపు రాచి, కుంకుమ పెడతారు. అలంకరణార్థం కుచ్చులు, కొత్త కట్టు తాళ్ళు పెడతాడు. వీధుల వెంట ఊరే గిస్తారు. పశువుల శాలలను శుభ్రపరిచి మామిడాకులు కట్టి, పూలతో అలంకరిస్తారు. సాయం కాలం పొంగిలి నైవేద్యాన్ని పశువుల శాల వద్ద పెడతాడు. పవిత్రోదకం చల్లుతారు. పంటలు పండించే భగవంతునికి పొలాలను దున్నే ఎద్దులకు కృతజ్ఞత తెలిపే పర్వం సంక్రాంతి యనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలుగు వారికి ఇష్టమైన సంక్రాంతి సంబరాలకు తెలుగు నేల సిద్ధమవుతున్నది.




## బగలముఖి శక్తిపీఠంలో అమ్మవారికి మహా పూజలు..



**శివంపేట,జనవరి13 (సూర్యరేఖ)** దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో నిర్వహించిన ప్రతినిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో బలముఖి అమ్మవారికి పౌర్ణమి సందర్భంగా ఉదయం అమ్మవారి మహా పూజలు నిర్వహించడం జరిగింది.అమ్మవారి ఉపాసకులు బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి అష్టోత్తర నామార్చనలతో,హరిద్ర అర్చన కార్యక్రమం నిర్వహించి అమ్మవారికి అభిషేకం,మంగళహారతి, హెూమము,అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి నానా పొలాలతో నైవేద్యం సమర్పించడం జరిగింది.తను నమ్మిన భక్తుల ప్రతిబంధకాలను తొలగించే బగలముకి అమ్మవారి దర్శనం చేసుకోవడం భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి తీర్థ పదాల స్వీకరించారు.ఆలయానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.వచ్చిన భక్తులకు గూడూరు గ్రామానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగౌని శివకుమార్ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సంప్రదాయబద్ధంగా భోగిమంటలు



**శ్రీశైలం :** సంస్కృతీ సంప్రదాయ పరిరక్షణలో భాగంగా దేవస్థానం సోమవారం రోజు 13.01.2025 వేకువజామున "భోగిమంటలు" కార్యక్రమాన్ని నిర్వహించింది.ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడింది.కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, పలువురు ఆర్చకస్వాములు, స్వామివారి ఆలయ పర్యవేక్షకులు ఎం. హరియనాయక్, భద్రతవిభాగం పర్యవేక్షకులు ( ముఖ్య భద్రతాధికారి) సి. మధుసూదన్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.ఈనాటి కార్యక్రమంలో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు.అనంతరం సంప్రదాయబద్ధంగా పిడకలు, ఎండుగడ్డి, వంటచెరుకుని వేసి "భోగిమంటలు" వేయబడ్డాయి.సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉంది.ఈ భోగిమంటలు వేయడం వలన దుష్టపీడలు విరగడై, అమంగళాలు తొలగి సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది.ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనే భావనతో ఏటా దేవస్థానం ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి సీతక్క.. ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్ :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్కతో కలిసి సోమవారం భూమిపూజ చేశారు.రెబ్బెన మండలం గంగాపూర్ లో 10 లక్షలతో వెంకటేశ్వర మందిర్ కమాన్ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకం ఆవిష్కరించారు. ఆసిఫాబాద్ మండలం జనకాపూర్ లో 1కోటి 35 లక్షల నిధులతో బాల సదన్ హోమ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాంకిడి మండల కేంద్రంలో 19 లక్షలతో నిర్మించిన నూతన మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించారు. కిరమేరి మండలం జోడేఘాట్ లో 4 కోట్ల 95 లక్షల నిధులతో టూరిజం ప్రాజెక్టు అభివృద్ధికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు కోవలక్ష్మి,వెడ్మ బొజ్జు,జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణ మహెూత్సవం




**నిజాంపేట,జనవరి13(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఫణేంద్రశర్మ,వెంకట రామ్మోహన్ శర్మ మాట్లాడుతూ తిరుమల స్వామి ఆలయంలో అత్యంత వైభవపేతంగా ధనుర్మాస మాసాన్ని ముగించుకుని గోదాదేవి కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించామన్నారు.ఈ కళ్యాణ మహెూత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు వచ్చి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం సనాతన ధర్మానికి ఎంతో ఉపయోగపడతాయని.ఆ స్వామివారి కృప మండల గ్రామ ప్రజలపై ఉండాలన్నారు. అనంతరం ఆలయ,అన్నదాన వితరణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. **ఈ కార్యక్రమంలో పురోహితులు అరుణ్ శర్మ,** రామకృష్ణశర్మ,ముత్యంరెడ్డి,ఆలయ చైర్మన్ అక్కల రాంరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్,తుమ్మల రమేష్,కాకి రాజయ్య,రాజిరెడ్డి,రాజు,తాజా మాజీ సర్పంచ్ నరసింహరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి,పంజా మహేందర్,నసీరుద్దీన్,లింగం గౌడ్, అబ్బారెడ్డి, భాస్కరరావు, రవీందర్ రెడ్డి,సామల మహేష్, సుధా మల్లేశం,విజయకుమార్,లింగమూర్తి, గందే రాములు, శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే నస్కల్ రోడ్డుకు 24 కోట్లు మంజూరు

**ఎలక్షన్ కోడ్ తో రోడ్డు పనులకు బ్రేక్..**
**స్థానిక ఎమ్మెల్యేకు ప్రజల సమస్యలు కనబడటం లేదా.?**
**మాటలకే పరిమితమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు..**
**రిలే నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావాన్ని తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**



**నిజాంపేట,జనవరి13(సూర్యరేఖ)** నస్కల్ రోడ్డు నిర్మాణ పనుల కొరకై రిలే నిరాహార దీక్ష మూడవరోజులో భాగంగా సోమవారం రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి మండల బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నస్కల్, నగరం రాంపూర్,నందగోకుల్,గ్రామాలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 24 కోట్ల రూపాయల మంజూరు చేస్తేనే కల్వర్టు పూర్తి చేసుకుని మరమత్తు పనులు జరుగుతున్న సమయంలో ఎలక్షన్ కోడ్ రావడంతో రోడ్డు పనులు పూర్తిగా ఆగిపోయాయని,కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలం గడుస్తున్న రోడ్డు విషయంలో ఎక్కడ వేసిన గొంగడిలా అక్కడనే ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వ తీరు కనిపిస్తుందన్నారు.గత ప్రభుత్వం అని మాట్లాడడమే కానీ ఇప్పుడున్న ప్రభుత్వం చేసేదేమీ లేదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలోనే మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలోనే పనులు పూర్తి అయ్యేవని ఎలక్షన్ కోడ్ రావడంతో పనులు ఆగిపోయాయని,ఇప్పుడున్న ప్రభుత్వం మాటలకే పరిమితమవుతున్నారు.కానీ అభివృద్ధి చేతుల్లో చూపించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నాలుగు గ్రామాల ప్రజలు రోడ్డు బాగోలేక నానా అవస్థలు పడుతున్న పట్టించుకపోవడం దారుణం అని,ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ సంగు స్వామి, రెడ్డిశెట్టి రవీందర్,మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి,చల్మెటి నాగరాజు, లచ్చపేట రాములు గౌడ్,నరేందర్, నగేష్,మల్లేష్, ఎల్లం యాదవ్,దుబాసి సంజీవ్,నరేష్ గౌడ్,బిక్షపతి,బజార్ తిరుమల్ గౌడ్,తాడెం మల్లేశం,వడ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ఘుమ..ఘుమలు







**ప్రతి ఇంటిలోనూ.. పసందైన వంటలు**
**నోరూరించే సంప్రదాయ వంటకాల తయారి..**

**రామాయంపేట,జనవరి13(సూర్యరేఖ)** సంక్రాంతి అనగానే గుర్తుకొచ్చేది కోడి పందేలు,కొత్త అల్లుళ్లు,గొబ్బెమ్మలతో పాటు ప్రధానంగా ప్రతి ఇంటా ఘుమ..ఘుమలాడే పిండివంటలు. సంప్రదాయ పిండివంటలు నోరూరిస్తు. సంక్రాంతి ప్రత్యేకతను తెలియజేస్తుంటాయి. సంక్రాంతి అనగానే గుర్తొచ్చేది కోడి పందేలు,కొత్త అల్లుళు,గొబ్బె మ్మలు. ప్రధానంగా ప్రతి ఇంటా ఘుమ. ఘుమలాడే పిండివంటలు, సంప్రదాయ పిండివంటలు నోరూరిస్తూ సంక్రాంతి ప్రత్యేకతను తెలియజేస్తుంటాయి. పూర్వీకులు నిర్ణయించిన 1 సంప్రదాయక వంటలే అయినప్పటికీ వాటిలో పోషకాలు అత్యధికమని వైద్యనిపుణుల అభిప్రాయం. సంక్రాంతి పండగ శీతాకాలంలో వచ్చే అతి పెద్దపండగ. అరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ఇంటికి తెచ్చి పురులు కట్టుకుని రైతులు నిల్వ చేసుకుంటారు. శీతాకాలంలో తీసుకునే ఆహారమే అత్యధిక శక్తిని అందిస్తూ మనిషికి ఏడాదిపాటు శక్తిని ఇచ్చేందుకు సహకరిస్తుంది. అందుకే కొత్త బియ్యంతో చేసిన రకరకాల పిండివం టలు ఈ పండగలో ప్రముఖంగా కనిపిస్తాయి.ఈ వంటకాలన్నీ శరీరానికి శక్తిని ఇవ్వడంతో ఉష్ణం పెంపొందించుకోవ డానికి దోహదపడతాయి. సంక్రాంతి సంప్రదాయ పిండివంటల ప్రాశస్త్యంఅది. దీంతో ప్రతీ ఒక్క ఇంట్లోనూ పిండివంటలు చేసుకుంటారు. ఇందులో ఎక్కువగా సకినాలు, జంతికలు, నువ్వుల ఉండలు, సున్ని ఉండలు. ప్రాంతాలను బట్టిచాలా మంది ఇతర వంటలను కూడా చేస్తుంటారు. కానీ,వీటినే ఎక్కువమంది చేసుకుంటారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు**




**ఉప్పల్,జనవరి 13 (సూర్యరేఖ)** మల్లాపూర్ జిహెచ్ఎంసి గ్రౌండ్ లో భోగి పండుగను పురస్కరించుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాసులతో కలిసి ఉత్సాహంగా సంబరంగా గాలిపటాలు ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం తన చిన్ననాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, పతంగులను ఎగిరే వేసేటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి..



**నిజాంపేట,జనవరి13(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన కసిన్య నాయక్ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి,సోమవారం బాధిత కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు,శ్రీను, ఆంజనేయులు,అంజాగౌడ్,ఎర్ర మల్లయ్య, నరేందర్ నాయక్,విట్టల్,యాదగిరి, రవి,సత్యం, దేవనందం,రాజు,జైపాల్,నక్కరాజు,మల్లేశం,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**నిజాంపేట,జనవరి13(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ప్రవీణ్,కు రూ.10500 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను బాధిత కుటుంబానికి సోమవారం కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వినోద్ నాయక్, ఎంఎస్ఎస్ఓనాయకులు శ్రీనివాస్ నాయక్, సుధామల్లేశం, స్వామి, మల్లేశం, సొంచు స్వామి, యాదగిరి, సత్యం, రమేష్,నక్క మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## చాంద్ పాషా దర్గాహ్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,జనవరి 13 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ ప్రాంతంలోని చాంద్ పాషా దర్గాహ్ లో ఆదివారం రాత్రి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన హజరత్ సయ్యద్ జాంపాక్ షహీద్ ఉర్సు ఉత్సవాల్లో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ పాత్రికేయులు

**అప్పారెడ్డిగూడెం భీమయ్య కుటుంబ సభ్యులు**

**రాజేంద్రనగర్,జనవరి 13** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డిగూడెంకు చెందిన ఏ.భీమయ్య కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల ఛైర్మన్ వీర్లపల్లి శంకర్ ను కలిసారు.వీర్లపల్లి శంకర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. వీర్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన శంకర్ అంచెలంచలుగా ఎదిగి ఎమ్మెల్యే కావడం సంతోషకరమైన విషయం అన్నారు.నిజాయితీకి మారుపేరుగా వీర్లపల్లి శంకర్ నిలిచాడన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్న ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇచ్చి ఆశీర్వదించాలన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసిన వారిలో సీనియర్ పాత్రికేయులు అప్పా రెడ్డిగూడెం భీమయ్యతో పాటు ఆయన సతీమణి ఎ.మాధవి,కుమారుడు ఎ.శశాంక్ లు ఉన్నారు.



# ఏపీ మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం రవికుమార్





**ఉప్పల్,జనవరి13(సూర్యరేఖ)** ఏపీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి,రాష్ట్ర యువ కాపునాడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్ సంబరాల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సినీ ఆటోగ్రాఫ్ మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి భోగి,కనుమ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సంక్రాంతి సందర్భంగా జరిగే సంప్రదాయ కోడి పందాల్లోనూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ...తెలుగు రాష్ట్రాల ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.చిన్నపిల్లలు పతంగులు ఎగరవేసినప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వ బాబు యాదవ్,రాజు యాదవ్,కే.రాజేష్,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్,జనవరి13(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సంక్రాంతి ఆటో పోస్టర్ ను ఆవిష్కరింపజేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని ఏ ఒక్కరు కూడా చైనా ప్లాస్టిక్ మాంజా వాడకుండా సాధారణమైన కాటన్ మాంగాను వాడుకొని సంక్రాంతి సంబరాలు చేసుకోవాలని,చైనా ప్లాస్టిక్ మంజ ప్రజల ప్రాణాలు హరిస్తుందని ప్రభుత్వం కూడా ఇటువంటి ప్లాస్టిక్ మాంజా తయారీదారుల పైనే కఠిన చర్యలు చేపట్టే విధంగా కఠినమైన చట్టాలు తేవాలను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి,అన్న బాలకృష్ణ,ముష్యం శ్రీనివాస్, కోకొండ జగన్,మహబూబ్,పిల్లి నాగరాజ్, నిరంజన్ చారి, ఓంకార్ సింగ్,కడిగే శేఖర్,నవీన్ చారి, శ్యామ్,బూత్కూరు నవీన్,బూత్కూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో భోగి సంబరాలు..

**ఉప్పల్,జనవరి13(సూర్యరేఖ)** ఉప్పల్ లో ట్రాఫిక్ పోలీసులు పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం భోగి పర్వదినాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు.తమ ఇళ్లుగా భావించి భోగి మంటలు వేసి భోగి పండుగ సంతోషాల మధ్య సంబురంగా జరుపుకున్నారు. ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీమాధవి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు,సిబ్బంది కలిసి భోగి మంటల చుట్టూ ఆడుతూ,పాడుతూ,కోలాటం ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ...ట్రాఫిక్ నియంత్రణ కోసం అనునిత్యం రోడ్లపై ఉండే తమ సిబ్బందితో కలిసి ఒకే ఫ్యామిలీగా భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ప్రజలందరి కష్టాలు భోగిమంటల్లో కాలి పోయి



అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.రాష్ట్ర ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు



తెలియజేశారు.ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్,హరీష్ రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**హైదరాబాద్,జనవరి13(సూర్యరేఖ)** హైదరాబాద్ గచ్చిబౌలిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి,ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,ముఠా గోపాల్,పాడి కౌశిక్ రెడ్డి,బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్,సీనియర్ నాయకుడు కార్తీక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఎల్లమ్మ ఆలయ హుండీ చోరీ చేసిన దొంగలు అరెస్ట్..

**చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు..**

**24 గంటల్లోనే నగదు ఆభరణాలు రికవరీ..**

**కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్**



**కొల్చారం,జనవరి13 (సూర్యరేఖ)** మండల కేంద్రం కొల్చారంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీని శుక్రవారం రాత్రి చోరీ చేసిన దొంగలను చాకచక్యంగా 24 గంటల్లోనే పోలీసులు దొంగలను పట్టుకున్నారు.సోమవారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం...మెదక్ జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన దూదేకుల అప్సర్,మెదక్ పట్టణంలోని కుమ్మరి గడ్డకు చెందిన గోవిందుగారి ప్రవీణ్ లను ఫింగర్ ప్రింట్ ఆధారంగా చాకచక్యంతో పట్టుకొని స్టేషన్ కు తరలించారు.వారిని విచారించగా ఉండిని చోరీ చేసి బంగార ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు ఒప్పుకొనగా కేసు నమోదు చేసి మెదక్ కోర్టుకు రిమాండ్ పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు.కాగా హుండీలోని నగదు పది వేలు,ముక్కుపుడకను రికవరీ చేసుకున్నట్లు పేర్కొన్నారు.దొంగలను పట్టుకొనుటకు శ్రమించిన శేఖర్,మహేష్,డానియల్ లను ఎస్సై అభినందించారు.మండల పరిధిలోని ఆలయాల వద్ద సీసీ కెమెరాలు కచ్చితంగా అమర్చుకోవాలని ఆయన సూచించారు.

## అత్తాపూర్ లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్ లో ప్రారంభమైన సంక్రాంతి ఉత్సవాలు





**రాజేంద్రనగర్,జనవరి13** భోగి మంటల వెలుగు,జిలుగుల మధ్య అత్తాపూర్ లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్ పరిసరాలలో సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అపార్టుమెంట్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తెల్లవారు జామున భోగి మంటలు వేశారు.పిల్లలు,పెద్దలు,మహిళలు భోగి మంటల చుట్టూ పాడుతూ,డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. మరోవైపు ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తమ ఇళ్ల ముందు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. ఒకరికొకరు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో వెలుగు గుట్టలో ఘనంగా బోనాలు





**ఉప్పల్,జనవరి13(సూర్యరేఖ)**సంక్రాంతి సందర్భంగా ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో వెలుగు గుట్ట శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామికి,ఎల్లుగట్ట ఎల్లమ్మ అమ్మకి ఘనంగా బోనాలు కురుమ ఆడపడుచులు నివేదించారు.ప్రముఖ ఒగ్గు కళాకారుడు ఒగ్గు శ్రీకాంత్ కురుమ బృదం కనులాయింపుగా ఒగ్గుకథ చెప్పారు.గుడి ముందు పెద్ద పట్నం వేశారు.డోళ్ళు నృత్యాలు చేస్తూ బోనాల ఊరేగింపు జాతరగా నిర్వహించారు. కురుమలు సంక్రాత్రికి ఐలేను,కొమురెల్లి మల్లన్నకు బోనాలు చేసిన మాదిరిగా వెలుగుట్ట పైననే కట్టెల పొయ్యి పైన స్వామివారికి అమ్మవారికి నైవేద్యంగా బోనాలు వండి కుటుంబసభ్యులందరూ కలసి సమర్పించారు.దేవుని కి గుమ్మడి కాయలు, నిమ్మకాయలు, కొబ్బరి కాయలు నివేదించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గొరిగె కృష్ణ కురుమ,రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ,ఉప్పల్ జోన్ ఉపాధ్యక్షులు గొరిగె పెద్ద మల్లేష్ కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, సలహాధారులు వెలుగు గుట్ట దేవస్థానం చైర్మన్ జన్ని రఘు కురుమ,డైరెక్టర్స్ సోము జంగయ్య,సోము బాలమణి,గొరిగే ఐలయ్య కురుమ,ఉపాధ్యక్షులు గొరిగే బాల మహేష్ చంద్ర కురుమ,ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ,ప్రచార కార్యదర్శి కర్రే శ్రీనివాస్ కురుమ,కోశాధికారి శాగ పెంటయ్య కురుమ, సహాయ కార్యదర్శి కోశిక సత్యనారాయణ కురుమ,



మహిళా అధ్యక్షురాలు బట్కీరి మంజుల కురుమ, బండారు మంజుల కురుమ,ముత్యంగారి లత కురుమ,కేమిడి ఇందిర కురుమ,గొరిగె నాగమణి కురుమ,యువత అధ్యక్షులు ముత్యంగారి రాకేష్ కురుమ, సలహాదారులు గొరిగె ఐలేష్ కురుమ,కర్రె రాజు కురుమలతోపాటు వందలాది కురుమలు భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్లో సత్తాచాటిన మణికొండ బాల్ బ్యాడ్మింటన్





**అభినందించిన ముఖ్య సలహదారుడు అందె లక్ష్మణ్‌రావు**

**గండిపేట్,జనవరి13** తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్లో మణికొండ బాల్ బ్యాడ్మింటన్ సత్తా చాటడం సంతోషంగా ఉందని అభినందించిన ముఖ్య సలహదారుడు అందె లక్ష్మణ్‌రావు అన్నారు.స్వామి వివేకానంద 162 జయంతి సందర్భంగా ఆదివారం లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా గట్టుప్పల్ జెడ్పీహెచ్ స్కూల్ ఆవరణలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడల టోర్నమెంట్లో 16 జట్లు పాల్గొనగా, న్యాయ నిర్ణేతలుగా తెలంగాణ రాష్ట్ర బాల్ బ్యాడ్మెంటన్ ప్రధాన కార్యదర్శి రమణ, వీరభద్ర రావు,కర్నాటి వెంకటేశ్, డోర్నాల వినయ్ కుమార్, భీమగాని సుభాష్,కొంగరి మల్లికార్జున్,ఇడం విజయ్ కుమార్,నెలాంటి రాజుల నిర్ణయం మేరకు మొదటి స్థానం కరీంనగర్ బాల్ బ్యాడ్మింటన్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు.మణికొండ బాల్ బ్యాడ్మింటన్ ద్వితీయ స్థానం కైవసం చేసుకునీ రూ.5116 ప్రైజ్ మనీ పొందినట్లు ప్రకటించారు.మూడవ స్థానంలో బీహెచ్ఈఎల్ బాల్ బ్యాడ్మింటన్ కైవసం చేసుకునీ రూ.3116 ప్రైజ్ మనీ పొందగా మొత్తం టోర్నమెంట్లో అత్యుత్తమ క్రీడాకారునిగా మణికొండ బాల్ బ్యాడ్మింటన్ నుంచి గోపి సాధించాడు. దీంతో గోపిని ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మణికొండ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో పాల్గొని రెండవ స్థానంలో నిలువడం సంతోషంగా ఉందన్నారు.గోపి అత్యుత్తమ క్రీడాకారుడి నిర్ణయించడంతో గర్వంగా ఉందని ఆయన వివరించారు. కలసి కట్టుగా ఘనత సాధించిన కెప్టెన్ గా శ్రీనివాసరావు, జట్టు సభ్యులు రమేష్, గోపి, ప్రశాంత్, నవీన్, హసీం, సీతారామరాజు,హరినాథ్ రెడ్డి,రామ్ రెడ్డి,శశిధర్ లు పని చేసి జట్టు గెలుపులో కీలకంగా వ్యవహరించారన్నారు. ముస్ముందు ఇంకా ఎన్నో ఘన విజయాలను సాధించాలని సూచించారు.

# ముగ్గుల పోటీలు మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్ధం పడుతాయి

**రాజేంద్రనగర్ బీజేపీ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిలా పద్మావతి,చిన్న పిల్లల నిపుణులు డాక్టర్ అమరేందర్,సతీమణి ఉషారాణిలు**



**రాజేంద్రనగర్,జనవరి13** ముగ్గుల పోటీలు మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్ధం పడుతాయని రాజేంద్రనగర్ బీజేపీ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిలా పద్మావతి,చిన్న పిల్లల నిపుణులు డాక్టర్ అమరేందర్,సతీమణి ఉషారాణిలు అన్నారు.భోగి పండుగను పురస్కరించుకొని రాజేంద్రనగర్ బీజేపీ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిలా పద్మావతి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో సుమారు 60 మందికి పైగా మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ పోటీల్లో మొదటి స్థానంలో విజయలక్ష్మి,రెండవ బహుమతి గడిలా షాలిని, మూడోవ బహుమతి సరస్వతి,నాల్గవ బహుమతి దీపిక,ఐదవ బహుమతి స్నేహలు గెలుచుకున్నారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అథితులుగా హాజరైన వారు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మన సంస్కృతి, సంప్రదాయాలలో ముగ్గులు వేయడం ఒక ఆనవాయితీగా వస్తుందన్నారు.ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యంగానూ ఎంతో అనుకూలిస్తుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షు లు గుంజ బాబు రావ్,మహిళ మోర్చా ఉప అధ్యక్షురాలు రమాదేవి,ప్రధాన కార్యదర్శి స్వప్నారెడ్డి,కవిత,ఎస్సీ మోర్చా అధ్యక్షులు తొండుపల్లి మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఇ.వేణుగో పాల్,వై.గోపాల్, దయకార్ సునీత,సరితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా ఉచితంగా పతంగులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేత సాయి జన్ శేఖర్



**ఉప్పల్,జనవరి13 (సూర్యరేఖ)**సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో నాచారంలోని పిల్లలు యువకులకు ఉచితంగా పతంగులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ...చిన్నపిల్లలు పతంగులు ఎగిరేసేటప్పుడు పెద్దలు గమనిస్తూ ఉండాలని సూచించారు.అలాగే చైనా మాంజను వాడొద్దని దానివల్ల అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చైనా మాంజను నిషేధించిన విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పర్వదినాన్ని సుఖసంతోషాలతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మెదక్ జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు




**మెదక్,జనవరి13(సూర్యరేఖ)** జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఈ పండుగ పర్వదిన వేళ ప్రజలందరికి ప్రశాంతతను, విజయాన్ని అందించాలని కోరుకుంటూ మెదక్ జిల్లా పోలీస్ శాఖ తరుపున జిల్లా ఎస్పీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో పండగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఎవరు కూడా ఇతరులకు హాని కలిగించకుండా పండగను జరుపుకోవాలని సూచించారు.

## మెదక్ జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**మెదక్,జనవరి13(సూర్యరేఖ)** జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఈ పండుగ పర్వదిన వేళ ప్రజలందరికి ప్రశాంతతను, విజయాన్ని అందించాలని కోరుకుంటూ మెదక్ జిల్లా పోలీస్ శాఖ తరుపున జిల్లా ఎస్పీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో పండగను జరుపుకోవాలని ఆయన కోరారు.ఎవరు కూడా ఇతరులకు హాని కలిగించకుండా పండగను జరుపుకోవాలని సూచించారు.

## ఇల్లు దగ్ధమై మూడు రోజులు గడుస్తున్నా నిర్లక్ష్యం నీడలో అధికారులు..

**కొల్చారం భాజపా మండల అధ్యక్షులు పంతులు హరీష్**





**కొల్చారం,జనవరి13 (సూర్యరేఖ)** కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో నిరుపేద రైతు కుటుంబమైన నగరం నవాజ్ ఇల్లు ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో అగ్నికి ఆహుతి అయింది.సుమారు రెండు లక్ష వరకు ఆస్థి నష్టం జరిగింది.మూడు రోజులు గడుస్తున్న అయిన ఇప్పటివరకు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి కుడా అక్కడికి వెళ్లకుండా పంచనామ చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది.ఇట్టి విషయం భారతీయ జనతా పార్టీ విషయం దృష్టిలోకి రాగా మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ పరామర్శించడం,తన వంతుగా ఆర్థిక సాయం చేయడం జరిగింది.వారికి వెంటనే ఇళ్ళు మంజూరు చేసి వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, స్పందించని అధికారుల మీద చర్య తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ కొల్చారం మండల శాఖ డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగాయి పేట బూత్ అధ్యక్షులు ఆంజనేయులు,బీజేపీ పార్టీనాయకులు, లింగం, గంగరాజ్, సాయి, శ్రీశైలం, వెంకట్,సాయి బాబా గౌడ్,పూల్ సింగ్,రమేష్,వెంకటయ్య,బిజెపి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ అమ్మవారిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్







**రాజేంద్రనగర్,జనవరి13** విజయవాడ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం విజయవాడ కనక దుర్గ అమ్మవారిని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు.అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కు వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం చిత్రపటం అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అమ్మవారి దీవెనలు మనందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు చెప్పారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మల్లేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,అమరేందర్, తదితరులు ఉన్నారు.

# శబరిమలై బయలుదేరిన అయ్యప్ప స్వాములు







**హరిహర పుత్రునికి ఇరుముడి సమర్పణలు..**

**నాగిరెడ్డిపేట,జనవరి13(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం గోపాల్ పేట్‌లోని వేణుగోపాల స్వామి ఆలయ సన్నిధానంలో స్వాములందరూ కఠోర మండల దీక్ష, కఠినమైన నియమనిబంధనలతో కూడిన మాలధారణ ధరించిన స్వాములు సోమవారం గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.(గురుస్వామి) సంగాగౌడ్ స్వాముల అందరికీ ఇరుముడులు కట్టారు.ఈ ఇరుముడులను శబరిమలైలో అయ్యప్ప స్వామికి సమర్పించవలసి ఉంటుంది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. స్వాము లందరు భక్తి శ్రద్ధల తో స్వామియే శరణమయ్యప్ప, స్వామి శరణం అయ్యప్ప శరణం, అనునామ స్మరణలతో ఆ ప్రాంత మంతామార్మో గింది.గోపాల స్వామి గుడి నుండి అందరూ అయ్యప్ప స్వాములు గ్రామ చివరలో గల సీతారామాలయ మందిరానికి కాలినడకన బయలుదేరి అక్కడ బిక్ష స్వీకరించి తదనంతరం ప్రత్యేక వాహనాలలో శబరిమలైకి బయలుదే రారు.ఈ కార్యక్రమంలో అవినాష్ (గురు స్వామి), వంశీ (గురుస్వామి), సంజీవరెడ్డి స్వామి,రవి స్వామి,బాల్ రాజ్ గౌడ్ స్వామి, కృష్ణస్వామి అరవింద్ స్వామి,తదితర స్వాములు శబరిమలై వెళ్లారు.

# మహిళా జాండ్ర సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..








**పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్**

**రాజేంద్రనగర్,జనవరి13** సంక్రాంతి ఉత్సవాలు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మహిళా జాండ్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పద్మశాలిపురం కాటేదాన్ లో నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో దాదాపుగా 52 మంది పాల్గొన్నారు. ఉత్తీర్ణులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సంక్రాంతి వేడుకలలో తాము భాగస్వామ్యం కావడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,తెల్లాపూర్ కార్పొరేటర్ పావని, మాసాని వెంకటేష్, గంజి వెంకటేష్ కాశీగారి యాదగిరి, కౌన్సిలర్ లక్ష్మి నారాయణ, ఆర్గనైజర్లు పోట్ల రామస్వామి, బుగిడి అనూప్ ,కమర్తి ఎల్లప్ప, విభూతి శ్రీనివాస్, గడిగె మంజుల, విభూతి రేవతి, కమర్తి భారతి, లక్ష్మి, స్వప్న, బాల కృష్ణ, కిషోర్, లింగప్ప, శ్రీధర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డూడూ బసవన్న..రారా బసవన్నా..



**కొల్చారం,జనవరి13(సూర్యరేఖ)** 'డూ డూ బసవన్న..రా రా బసవన్నా..' సంక్రాంతి పర్వదినాల్లో ఇంటింటికీ తిరుగుతూ గంగిరెద్దులను ఆడిస్తారు.తమ ఇంటికొచ్చిన గంగిరెద్దును సాక్షాత్తు నందీశ్వరుడి స్వరూపంగా భావించి ఇంటివాళ్లు హారతి పట్టి పూజిస్తారు.'డూ డూ బసవన్న..రా రా బసవన్నా..'అనగానే ఎద్దులు ముందుకు వస్తాయి. 'అమ్మవారికి దండంబెట్టూ.. అయ్యగారికి దండంబెట్టు' అనగానే ముందరి కాలెత్తి సలాం చేస్తాయి.'అయ్యగారికి శుభం కలుగుతుందా!' అనగానే గంగిరెద్దులు తలాడించడాన్ని శుభ సూచకంగా,నందీశ్వరుడి దీవెనగా భావిస్తారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా వాసుదేవ్ కన్నా



**శంకర్‌పల్లి,జనవరి13 (సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన వాసుదేవ్ కన్నా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వాసుదేవ్ కన్నా మాట్లాడుతూ...పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు పని చేస్తానని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనని జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా నియమించినందుకు సహకార అందించిన రాష్ట్ర,జిల్లా,మండల, మున్సిపల్ నాయకులకు వాసుదేవ్ కన్నా కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపిన

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్**



**రాజేంద్రనగర్,జనవరి13** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి,కనుమ ఉత్సవాలను పురస్కరించుకొని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ,అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగువారి సంస్కృతి,సాంప్రదాయాలను ప్రతిబింబించే,సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని,సంక్రాంతి సందడి,కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ,ఆర్టీఐ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరున మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# హేమంత రుతువు తెలుగువారి పెద్ద పండుగ రేపు మకర సంక్రాంతి.

**సంక్రాంతి పండుగ తెచ్చిన సంబరాలు ఎన్నో..**
**సంక్రాంతి బొబ్బెమ్మలతో,మురిసిపోనున్న ముంగిట్లు.**
**గోదా కళ్యాణం రాజ భోగ్యలతో కన్నుల పండుగగా నిర్వహించే సంక్రాంతి..**
**పశు సంపదను ఆరాధించే రోజు కనుమ..**
**(ప్రవీణ్ రిపోర్టర్)**



**కొల్చారం,జనవరి 13(సూర్యరేఖ)** హేమంత ఋతువులో 30 రోజులపాటు పాశురము చేస్తూ గోదా కళ్యాణం చేసి రాజభోగాలు పిండి వంటలు చేసి సంక్రాంతి వేడుకలు జరుపుకోవడంతో పాటు కృషి పరులైన రైతులు ధాన్య రాశులు ముంగిట్లో పొడిగిస్తే వేళ ఒకవైపు అన్నదాతల పండుగ సంక్రాత్రి అని కూడా అంటారు.మకర సంక్రాంతి తెలుగు రాష్ట్రాలతో పాటు యావత్ దేశ వ్యాప్తంగా ఆచార సాంప్రదాయాలతో గోదా కళ్యాణాలు చేసి భోగి మకర సంక్రాంతి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న మకర సంక్రాంతి వేడుకలను సోమవారం మండలంలోని గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి సంబరాలకు సంబంధించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు భోగి నుండి మొదలుకొని కనుమ హారతి సమాప్తం కావడం జరుగుతుంది.సోమవారం నుండి సంక్రాంతి భోగి పండుగ ప్రారంభమై బుధవారం కనుమతో ముగియనుంది.ఇక సంక్రాంతి సంబరాలకు సంబంధించి ఇప్పటికే ఉమ్మడి మండలంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తమ ఇండ్లలో సంక్రాంతి సంబరాలు ప్రారంభించుకోవడం జరిగింది. మరోవైపు మండలంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ ఆలయం కాలేశ్వరం,వేములవాడ రాజరాజేశ్వర,ఆలయాలు సంక్రాంతి ప్రత్యేక పూజ కార్యక్రమాలకు సిద్ధం కావడం జరిగింది.

### హేమంత రుతువు తెలుగువారి పెద్ద పండుగ నేడే మకర సంక్రాంతి..

పోతాన మాత్యుడు భాగవత కావ్యం హేమంతంలో వివరించిన కావ్యం,"అహము సన్నమూ అయ్యను ధనముహితమయ్యే దీర్ఘడిశెలయ్యే నిషీల్ బహు షితోపాతంబై,బహుమనివాడకే లోకమురవినాథ" తెలపడం జరిగింది.అలాగే పోతనామాత్యుడు హేమంత ఋతువు మరింత వివరిస్తూ పొడవు కొండమీద పొడుచుట మొదలుతో బరువు లెట్టి యునుడు పశ్చిమాద్రి మారుగుజాన్నేగాక అని చలి తాకిడి నుండి తప్పించుకునేందుకు సూర్యుడు పరుగులు పెట్టి పడమటి కొండల్లో దాక్కున్నాడని వివరించడం జరిగింది.హేమంతపు ఋతువు చలి దాటి సూర్యుడుని భయ పెట్టించిన వేళ వచ్చి హేమంత ఋతువులో మానవాళి చలి మంటలు భోగి మంటల మధ్య వ్యత్యాసం కలిగి ఉండడం భోగిమంటలతో సంక్రాంతి ముందు రోజు జరుపుకున్న భోగి పండుగ అనంతరం కన్నుల పండుగగా నిర్వహించుకునే మకర సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ..

### గోదా కళ్యాణం రాజ భోగ్యలతో కన్నుల పండుగగా నిర్వహించే సంక్రాంతి..

30 రోజులపాటు పాశురం చేసి సంక్రాంతికి ఒకరోజు ముందు భోగి సందర్భంగా గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవాలను మండలంలోని ప్రధాన ఆలయాల్లో నిర్వహించడం జరిగింది.సంక్రాంతి పర్వదినం రోజున గోదావరి పుణ్య స్నానాలను ఆచరించడం జరుగుతుంది. సంక్రాంతి పర్వదినం రోజున ప్రత్యేక నోము నోచుకుని బొమ్మెమ్మలను వాకిట్లలో కొలువు తీరడంతో పాటు పర్వదినం సంక్రాంతి కావడంతో కొత్త అల్లుళ్లను ఇంటికి ఆహ్వానించడం, బంధువులు మిత్రులతో విందు భోజనాలు ఆరగించడం.దిద్దు వెన్నె గడ్డపెరుగు చెరుకు రసంతో ఒక వైపు ఆధ్యాత్మిక మరోవైపు సాంప్రదాయాల బద్ధంగా సంక్రాంతి సంబరాలను చేసుకోవడం జరుగుతుంది.

### సంక్రాంతి పండుగ తెచ్చిన సంబరాలు ఎన్నో..

భోగి నుండి ప్రారంభమయ్యే సంక్రాంతి సంబరాలు కొత్త అల్లుళ్ళు బంధుమిత్రుల మధ్య,పేకాటల సందళ్లు ఒకవైపు కోలాహలంగా కొన సాగుతుంటే, మరోవైపు కవి సమ్మేళనాల వంటి సాహితీ కార్యక్రమాలు కూడా సందడిగా జరుగుతుంటాయి. సంక్రాంతి కర్షకుల పండుగే కాదు,కవుల పండుగ కూడా.! సంక్రాంతి నాటికి ధాన్యరాశులే కాదు, కవనరాశులు కూడా తెలుగునేల మీద భారీగానే పోగుపడతాయి.ఆధునికుల్లో జంటకవులైన పింగళి కాటూరి 'దినకరుడు శాంతుడై తోచె దినములింత కురుచలయ్యెను జలిగాలి.చురుకు హెచ్చ..మన గృహమ్ముల ధాన్య సంపదల నిల్పి సరస మధురమ్ము పుష్యమాసమ్ము వచ్చె"అంటూ 'తొలకరి' కావ్యంలో పుష్య సౌభాగ్యాన్ని వర్ణించారు. వీరు ఇదే కావ్యంలో సంక్రాంతి వేడుకలను వర్ణిస్తూ, రండు మాయింటి కీరు పేరంటమునకు బొమ్మలెత్తును మా పిల్లయమ్మలార' అంటూ సంక్రాంతి బొమ్మల కొలువుల వేడుకను ప్రస్తావించారు.దసరాకే కాదు,కొన్నిప్రాంతాల్లో సంక్రాంతికి బొమ్మల కొలువులు పెట్టడమూ ఆనవాయితీ. సంక్రాంతి బొమ్మల కొలువుల్లో ప్రధాన దైవం సంక్రాంతి పురుషుడు. సంక్రాంతి పురుషుణ్ణే సంకురమయ్య అని పిలుచుకుంటారు. కాలపురుషుడే సంక్రాంతి పురుషుడిగా మకర సంక్రాంతినాడు భూమిపైకి దిగివచ్చి,భూలోక వాసులను పరిపాలిస్తాడని ఒక నమ్మకం ఉండడంతో ఎంతో ఆధ్యాత్మికంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుంది.

### సంక్రాంతి బొబ్బెమ్మలతో,మురిసిపోతున్న ముంగిట్లు..

సంక్రాంతి రైతుల పండుగే కాదు,ముదితల పండుగ, అని కూడా అంటారు.ముగ్గుల పండుగ కూడా ధనుర్మాసం మొదలైనప్పటి నుంచి వీధుల్లో ప్రతి ముంగిటా ముగ్గులు కళకళలాడుతూ కనిపిస్తాయి. ముగ్గులు ప్రాచీన కళారూపాలు. కామశాస్త్రం ప్రస్తావించిన అరవైనాలుగు కళల జాబితాలో ముగ్గులు వేయడం కూడా ఒక కళ.తెలుగు కవిత్వంలో ముగ్గుల ప్రస్తావన నన్నయ నాటి నుంచే ఉంది.పాండవులు వారణావతంలోని లక్క ఇంటికి వెళుతున్నప్పుడు వారణావత పుర ప్రజలు వారికి భారీగా స్వాగతం పలికారట.స్వాగత మర్యాదల్లో భాగంగా ఇంటింటా ముంగిళ్లలో ముగ్గులు తీర్చిదిద్దారట.ఆ ఘట్టంలోనే నన్నయ 'అంగుళల నొప్పె కర్పూర రంగవల్లులు.అంటూ ముచ్చటైన పద్యం రాశాడు. 'పలనాటి వీరచరిత్ర'లో కవిసార్వభౌముడు శ్రీనాథుడూ ముగ్గు ముచ్చట్లు వివరించడం జరిగిందని తెలుపుతారు.సంక్రాంతి పర్వదిన సందర్భంగా సంబరాలలోని ఒక ప్రధాన భాగమైన టువంటి గొబ్బెమ్మ ముగ్గులు మకర సంక్రాంతిలో ఒకవైపు ఆధ్యాత్మికం మరోవైపు భక్తుల భూముల కోరికను ముగ్గులతోనే హరివిల్లు తాయని సంక్రాంతి ప్రారంభమైనప్పటి నుండి ఆడపడుచులు ముగ్గులు అలంకరణతో గొబ్బెమ్మలు పెట్టి కురవడం ముంగిళ్లలో ముగ్గులతో యావత్ మండలంలోని గ్రామాల్లో ఇండ్ల ముందు మహిళలు పేర్చిన ముగ్గులతో ఆ ముంగిళ్లు కళకళలాడుతుంటాయి.

### పశు సంపదను ఆరాధించే రోజు కనుమ..

కనుమను పశువుల పండుగగా వ్యవహరిస్తారు. పంటలు చేతికి అందడంలో తమకు సహాయపడిన పశు పక్షాదులను పూజిస్తారు.సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ తమతో పాటు కష్టపడి పనిచేసిన ఆవులను,ఎద్దులను బర్రెలను పూజించి ప్రేమగా చూసుకునే రోజు ఇదే.పక్షులు కూడా రైతన్ననేస్తాలే. అందుకే వాటి కోసమే అన్నట్టు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వ్రేలాడ దీస్తారు.సంక్రాంతి వరసలో మంగళవారం జరుపుకుని చివరి పండగను కనుమ పండగ జరుపుకోవడం జరుగుతుంది.దీన్నె పశువులు పండగ అని కూడా అంటారు. ఒక సంవత్సరం పాటు తమ యజమానులకు సహాయకరంగా ఉండే ముగజీవులని ఆరాధించే రోజు ఈ కనుమ పండుగ.పశుపక్షాదులకి గౌరవాన్ని సూచించే పండుగలా కనుమ ప్రసిద్ధి.మంగళవారం ఇంటి కొకరు చొప్పున తెల్లవారక ముందే ఒక కత్తి,ఒక సంచి తీసుకొని సమీపంలో ఉన్న అడవికి బయలు దేరుతారు.అక్కడ దొరికే నానా రకాల వన మూలికలు,ఔషధ మొక్కలు సేకరిస్తారు. కొన్ని చెట్ల ఆకులు,కొన్ని చెట్ల బెరుడులు,కొన్ని,చెట్ల పూలు, వేర్లు, కాండాలు,గడ్డలు,ఇలా చాల సేకారిస్తారు.కొన్ని నిర్ధుష్టమైన చెట్ల భాగాలను మాత్రమే సెకరించాలి, అనగా, మద్ది మాను,నేరేడి మానుచెక్క,మోదుగ పూలు,నల్లేరు, మారేడు కాయ,ఇలా అనేక మూలికలను సేకరించి ఇంటికి తీసుకొచ్చి వాటిని కత్తితో చిన్న ముక్కలుగా కత్తిరించి,ఆ తర్వాత దానికి పెద్ద మొత్తంలో ఉప్పు చేర్చి రోట్లో వేసి బాగా దంచు తారు.అదంతా మెత్తటి పొడిలాగ అవుతుంది.దీన్ని ఉప్పు చెక్క అంటారు ఇది అత్యంత ఘాటైన మధుర మైన వాసనతో వుంటుంది.దీన్ని పశువులకు తిని పించాలి.ఇదొక పెద్ద ప్రహసనం.అవి దీన్ని తినవు. అంచేత ఒక్కొక్క దాన్ని పట్టుకొని దాని నోరు తెరిచి అందులో ఈ ఉప్పు చెక్కను చారెడు పోసి దాని నోరు మూస్తారు.అప్పుడు ఆపశువు దాన్ని మీంగు తుంది. ఇలా ఒక్కదానికి సుమారు రెండు మూడు దోసిళ్ల ఉప్పు చెక్కను తినిపిస్తారు.గొర్రెలు మేకలు ఐతే కొన్ని వాటంతటే తింటాయి.లేకుంటే వాటిక్కూడ తినిపిస్తారు.ఏడాది కొకసారి ఈ ఉప్పుచెక్కను తినిపిస్తే అది పశువులకు సర్వరోగ నివారణి అని వీరి నమ్మకం.ఆ తర్వాత పశువులన్నింటిని పొలాల్లోని బావుల వద్దకు గాని, చెరువుల వద్దకు గాని తోలుక పోయి,స్నానం చేయించి,లేదా ఈత కొట్టించి,ఇంటికి తీసుకురావడం జరుగుతుంది. అనంతరం వాటి కొమ్ములను, పదునయిన కత్తితో బాగా చెలిగి వాటికి రంగులు పూస్తారు. మంచి కోడెలున్న వారు వాటి కొమ్ములకు ఇత్తడి కుప్పెలు తొడిగి.మెడలో మువ్వల పట్టీలు,మూతికి మూజంబరాలు అలంకరిస్తారు.అన్నింటికి కొత్త పగ్గాలు వేస్తారు.ఈ సమయంలో చేలన్నీ పరిగిలి పోయి వున్నందున పశు వులన్నింటిని వదిలివేయటం ఆనవాయితీ.సాయంకాలం ఊరు ముందున్న కాటమరాజును పునప్రతిష్టించి ప్రతి ఇంటి నుండి ఆడవారు కాటమరాజు ముందు పొంగిలి పెడ్తారు. పొంగిలి అంటే కొత్త కుండలో,కొత్తా బియ్యం,కొత్త బెల్లం వేసి అన్నం వండడం.ఒక నెల ముందు నుండే కాటమరాజు ముందు ఆ దారిన వచ్చి పోయే ఊరి వారు రోజుకొక కంపో, కర్రో తెచ్చి అక్కడ కుప్పగా వేయడం జరుగుతుంది. అలాగే"పొలి"ని తోడు గాని, నీరు గట్టోడు గాని తీసుకొని పోయి అందరి పొలాల్లో,చెరువుల్లో,బావుల్లో "పొలో..పొలి" అని అరువ్త చల్లుతాడు.అప్పడే కొత్త మొక్కులు కూడా మొక్కు కుంటారు.అంటే,తమ పశు మందలు అభివృద్ధి చెందితే రాబోయే పండక్కి పొట్టేలును పెట్టిన బుక్కులు చెల్లించి మొక్కుకున్న అనంతరం సంక్రాంతి చివరి పండుగ కనుమ సమాప్తం కావడం జరుగుతుంది.ఇలా ప్రజల జీవితాల్లో రంగుల ఆనందాలు వెదజల్లే పండుగ చివరికి మూగజీవుల్లో కూడా ఆనందాన్ని నింపడం సంక్రాంతి విశిష్టత.

## ఘనంగా భోగి వేడుకలు..







**రాజేంద్రనగర్,జనవరి 13** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఉదయాన్నే నిద్రలేచి భోగి మంటలు వేసి నాట్యాలు చేస్తూ ఆనందంతో సంక్రాంతికి స్వాగతం పలికారు.భోగి పండ్లు సంప్రదాయ ఆధునికత కలయిక భోగి పండుగ సందర్భంగా పిల్లల తలలపై పోసే భోగి పండ్లు తెలుగు సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం ఉంది.ప్రతిఏటా భోగి పండుగ సందర్భంగా ఇంట్లో పిల్లలకి తలపై భోగి పండ్లు పోయడం ద్వారా వారి భవిష్యత్తు సంతోషంగా ఉంటుంది.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్ పిరికిపంద చర్య

**మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ**



**రాజేంద్రనగర్,జనవరి 13** అకారణంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.ప్రశ్నించే గొంతుని నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గడ్డు రోజులు మొదలయ్యాయని,నిజానికి కౌశిక్ రెడ్డి ప్రశ్నించే దాంట్లో తప్పేముందని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ సింబల్ పై గెలిచిన ఎమ్మెల్యేలకు మరి వేరే పార్టీలో పబ్బం గడుపుతున్న ఎమ్మెల్యేలు ఒక వేదిక ద్వారా మాట్లాడుతుంటే నువ్వు ఏ పార్టీ ఎమ్మెల్యే ఒకసారి పరిచయం చేసుకోవాలని ప్రశ్నించడంలో తప్పేముందని ప్రశ్నించారు.ప్రశ్నించే గొంతులను ప్రశ్నించకుండా అరెస్టు చేయడం చేతకానితనానికి నిదర్శనం అని చెప్పి తెలంగాణ యావత్తు ప్రజానీకం ప్రశ్నిస్తుందని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ తెలియజేశారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథంకు నివాళులర్పించిన బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ..



**రాజేంద్రనగర్,జనవరి13** మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథంకు బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు నివాళులర్పించారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంద జగన్నాథం ప్రజల కోసం చేసిన సేవలను కొనియాడారు.దళితుల పట్ల అనేక సంఘాలలో పని చేస్తూ బంధు సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగి ఈ రాష్ట్రానికి 4 పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా పనిచేశారన్నారు.దళితుల ఆశయాల కోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాసారం శంకర్రావు మాదిగ,అడ్వకేట్ దేశాల భూపాల్,వైస్ ప్రెసిడెంట్ వీర్లపల్లి నవీన్ కుమార్,పత్యారా నరసింహ,గొడుగు సంజీవ,మల్కారం రాములు,తిరుమల సంతోష్,సునిగంటి పెంటయ్య,ప్రీతం రాజు,పచ్చ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భోగి పండుగ సరికొత్త కాంతులు తీసుకురావాలి..






**భోగి సంబరాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్ కురుమ**
**ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జనవరి13** సంక్రాంతి ఉత్సవాల ఔన్నత్యాన్ని మన భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు.భోగి ఉత్సవాలను పురస్కరంచుకొని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున భోగి మంటలు వేసి మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ..సంక్రాంతి ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతాయని అన్నారు.ఈ భోగి పండుగ ప్రజల జీవితంలో బాధలు దహనమై ప్రజలందరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ భోగి భోగభాగ్యాలతో పాటు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని చెప్పారు. శీతాకాలపు చల్లటి గాలులను చీల్చుతూ వెలిగించే భోగి మంటలు మీ జీవితంలో సరికొత్త కాంతులు తీసుకురావాలని అన్నారు.భోగి వేళ మీ జీవితంలో కూడా ఆటంకాలన్నీ తొలగిపోయి సకల శుభాలు జరగాలని తెలిపారు.మీరు తల పెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ కోరుకున్నారు.ఇలాంటి వేడుకల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వెంకటయ్య ముదిరాజ్,మహేష్ ముది రాజ్,రమేష్ ముదిరాజ్, రాయుడు,



అంగన్ బాల్కె అశోక్ కుమార్,యాదగిరి,నరేష్ ముదిరాజ్ శ్రీను ముదిరాజ్, పద్మ, రాజేశ్వరి,బీఆర్ఎస్ మహిళ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాక్సాఫీస్‌ను షేకాడిస్తున్న డాకు మహారాజ్..

# తొలిరోజే కలెక్షన్ల ఊచకోత!

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా నటించిన హై వోల్టేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డాకు మహారాజ్ సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన సంగతి తెలిసిందే. మాస్ మువీలకు కేరాఫ్ అడ్రస్‌గా పేరుగాంచిన యువ డైరెక్టర్ బాబీ కొల్లి, బాలయ్య కాంబినేషన్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మువీ తొలి రోజు నుంచే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంది. మరోవైపు పాజిటివ్ రివ్యూలు, మౌత్ టాక్‌తో బాలకృష్ణ సాలిడ్ ఓపెనింగ్స్ మంచి బజ్ క్రియేట్ చేసింది. బాలయ్య వన్ మ్యాన్ షో అంటూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ మూవీ ఫస్ట్ డే బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. డాకు మహారాజ్ ప్రపంచ వ్యాప్తంగా తొలి రోజు ఏకంగా రూ.56 కోట్లు వసూలు చేసింది. ఇక ఈ రోజు ఆదివారం, పైగా పండగా కూడా.. దీంతో థియేటర్లన్నీ కిటకిటలాడిపోతున్నాయి. గాడ్ ఆఫ్ మాసెస్ బాలయ్య దూకుడుకు బాక్సాఫీస్ కలెక్షన్ తో పాటు అన్నిచోట్ల థియేటర్ ఫుల్ ఆక్యుపెన్సీ కూడా నమోదు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ రోజు కూడా బ్లాక్‌బస్టర్ జోరును కొనసాగిస్తోంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ మువీ సంక్రాంతి సెలవుల్లో బాక్సాఫీస్‌ను మరింత కొల్లగొట్టే అవకాశం ఉన్నట్లు ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. కాగా అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి వరుస విజయాలతో హ్యాట్రిక్ కొట్టి మాంచి ఊపులో ఉన్న బాలయ్య.. ఇప్పుడు మరో విజయాన్ని తన ఖాతాలో జమ చేసుకున్నాడు. సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు భారీ బడ్జెట్‌తో డాక్ మహారాజ్ మువీని నిర్మించారు. ఇందులో బాలకృష్ణ సరసన ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్‌గా నటించగా శ్రద్ధా శ్రీనాథ్ , చాందినీ చౌదరి, ఊర్వశి రౌతేలా, సచిన్ ఖేడేకర్, హర్షవర్ధన్, హిమజ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఇక బాలీవుడ్ స్టార్ యాక్టర్ బాబీ డియోల్ ప్రతినాయకుడు (విలన్) పాత్రలో అలరించారు. పాటల మాంత్రికులు థమన్ స్వరాలు సమకూర్చారు. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రహణం, రూబెన్ %-% నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ అందించారు.



## చేసినా సినిమాలన్నీ యావరేజ్..

# ఒక్క సినిమాతో పాన్ ఇండియాను షేక్ చేసింది



సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి నటిగా అడుగుపెట్టింది. ప్రస్తుతం ఇండస్ట్రీలో భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్న బ్యూటీస్ లో ఆ అమ్మడు ఒకరు. చిన్నవయసులోనే కోట్ల రూపాయిలను సంపాదించింది. అలాగే సోషల్ మీడియాలో నిత్యం గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నెటిజన్స్ మతిపోగొట్టేస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ వయసు 27 సంవత్సరాలు. కానీ కోట్ల కొద్దీ ఆస్తిపాస్తులు కూడబెట్టింది. చాలా  కాలంగా హిట్స్ లేక సతమతం అయిన ఈ వయ్యారి గతేడాగి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకుంది. దీంతో ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. ఒకే ఒక్క సినిమాతో ఏకంగా ఇండస్ట్రీని షేక్ చేసింది. ఇంతకు ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. ప్రస్తుతం పాన్ ఇండియా లెవల్లో ఓరేంజ్ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్న ముద్దుగుమ్మ. హిందీలో విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. నటిగా అద్భుతమైన నటనకు ప్రశంసలు అందుకున్న జాన్వీకి సరైన బ్రేక్ రాలేదు. గతేడాది యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సూపర్ హిట్ కావడంతో ఈ అమ్మడు క్రేజ్ ఊహించని రేంజ్ లో మారిపోయింది. దీంతో తెలుగులో మరిన్ని ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తుంది. అలాగే దేవర పార్ట్ 2లో నటిస్తుంది. దేవర సినిమా తర్వాత జాన్వీ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. 27 ఏళ్ల వయసులోనే కోట్ల ఆస్తిని కూడబెట్టింది. తల్లి స్టార్ హీరోయిన్, తండ్రి బడా నిర్మాత అయినా కూడా జాన్వీ సొంతంగా సంపాదిస్తూ కోట్లు సంపాదించింది. కొన్ని రోజుల క్రితం ఓ ఖరీదైన బంగ్లాను కొనుగోలు చేసింది. అలాగే ఈ అమ్మడి దగ్గర కాస్ట్లీ కార్లు ఉన్నాయి. అలాగే సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు వెర్రెక్కిస్తుంది.

## మన్మథుడు హీరోయిన్ అన్షుపై హాట్ కామెంట్స్ దుమారం..

## డైరెక్టర్ త్రినాధరావు నక్కిన క్షమాపణలు



త్రినాథ రావు నక్కిన డైరెక్షన్‌లో సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న చిత్రం మజాకా. రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రలో నటిస్తోంది. కాగా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో త్రినాథరావు నక్కిన చేసిన కామెంట్స్ ఇండస్ట్రీ సర్కిల్‌లో తీవ్రదుమారం రేపాయి. ఈవెంట్‌లో త్రినాథ రావు నక్కిన మాట్లాడుతూ.. మన్మథుడు సినిమా తర్వాత అన్షు ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉందంటూ.. ఆమె ఫారిన్ నుంచి వచ్చాక సన్నగా ఉందని, కాదమ్మా తెలుగుకు సరిపోదు, కొంచెం అన్నీ ఎక్కువ సైజుల్లో ఉండాలని చెప్పా.. పర్లేదు ఇప్పుడు కొంచెం ఇంప్రూవ్ అయిందంటూ కామెంట్ చేశాడు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవడమే కాకుండా మహిళా కమిషన్ దృష్టికి కూడా వెళ్లింది. త్రినాథరావు వ్యాఖ్యలను సుమోటోగా సీక్వరించిన మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద.. త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా త్రినాథరావు ఎక్స్ వేదికగా క్షమాపణలు తెలియజేస్తూ వీడియో విడుదల చేశాడు. అందరికీ నమస్కారం.. ముఖ్యంగా మహిళలకు, అన్షుకు.. నా మాటల వల్ల బాధపడ్డ ఆడవాళ్లందరికీ నా క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను, నా ఉద్దేశ్యం ఎవరిని బాధ కలిగించడం కాదు తెలిసి చేసినా తెలియకుండా చేసిన తప్పు తప్పే మీరందరూ పెద్ద మనసు చేసుకొని నన్ను క్షమిస్తారని కోరుకుంటున్నానన్నారు.

## అజిత్ కుమార్ విదాముయార్చి ట్రైలర్ అనౌన్స్‌మెంట్ టైం ఫిక్స్!

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి  ఒకటి. ఏకే 62గా వస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ ట్రైలర్‌ను ఎప్పుడు లాంచ్ చేయబోతున్నారనే దానిపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్ర పోషిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఆరవ్ కీ మరో ముఖ్య పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో అజిత్ కుమార్ మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,